18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య





www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

బుధవారం | 27 నవంబర్ 2024 | పేజీలు 17


## జాతీయ సాహస శిబిరంలో మెరిసిన మెడికోలు

### అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంత వైద్య కళాశాల 2023వ బ్యాచ్ కి చెందిన మెడికోలు మచ్చ సాయి సుష్మ శ్రీ, జెన్నీ తానియా, హేమంత్ చౌదరి లు ఈనెల 10 నుంచి 19 వ తారీకు వరకు పది రోజులపాటు హిమాచల్ ప్రదేశ్ లో గల మనాలి లోని అటల్ బిహారీ వాజ్ పేయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలియడ్ స్పోర్ట్స్ లో భారతదేశ క్రీడా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాహస శిబిరానికి వెళ్లి సాహస యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకు వచ్చిన సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తన చాంబర్లో విద్యార్థులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. మెడికల్ సర్ ప్రిన్సిపల్ ఆచారి డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ నుంచి కేవలం పదిమంది విద్యార్థులు మాత్రమే ఎంపికవగా ఇందులో ముగ్గురు మా మెడికల్ కళాశాలకు చెందిన వారు కావడం మాకు గర్వకారణంగా ఉందని, ఎన్ఎస్ఎస్ ద్వారా ఇలాంటి సాహస శిబిరాలలో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం, మానసిక వికాసం, భిన్నత్వంలో ఏకత్వం

03

## నగరపాలక కమిషనర్ నాగరాజుకే పంగనామాలు



# శేఖరా పక్కాప్లాన్..!

- జాయిన్ చేసుకోకున్నా అటెండెన్స్‌లో సంతకాలు
- డ్యూటీ సర్టిఫికేట్ లేకుండానే ఆయనే థంబ్ వేసుకొని జీతాలు ట్రెజరీకి
- అటు పుట్టపర్తి ఇటు అనంతపురంలో మోనార్కుగా మారిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
- ఉన్నతాధికారులు చేపట్టే చర్యలపైనే పలువురి దృష్టి

అనంతపురం నగరపాలక సంస్థలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా డి.శేఖర్ చాలా కాలం పని చేశారు. అయితే ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనను పుట్టపర్తికి బదిలీ చేశారు. అయితే ఆ బదిలీజరిగి నెల కూడా తిరక్కనే మళ్లీ డిప్యూటేషన్ పై అనంతపురం నగరపాలక సంస్థకు వచ్చారు. డి.శేఖర్. మరి ఇక్కడ ఏముందో తెలియదు గాని ఏం చేసినా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోరు అన్నది సుస్పష్టం. అందుకు ఈ కథనమే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

**అనంతపురం, మేజర్ న్యూస్**

**ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే..**

నగరపాలక సంస్థలో జాయిన్ కావడానికి డి.శేఖర్ 13.11.2024న వచ్చారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల, ఆయనపై వచ్చిన ఫిర్యాదుల వల్ల కమిషనర్ ఆయన్ను జాయిన్ చేసుకోలేదు. అలా అని మన శేఖర్ వెనక్కు తగ్గాడా అంటే తనకు తానే ఓ మోనార్కుగా భావించుకుని నగరపాలక కమిషనర్‌ను లెక్కాజమా చేయకుండా ఎంచక్కా అటెండెన్స్‌లోనే సీరియల్ నెంబర్ లేకుండా



అటెండెన్స్ లో ఆరు ఏడు క్రమ సంఖ్యకు మధ్యలో.. ఇలా పేరు చేర్చుకొని సంతకాలు..



## ఈ నెల 30న దుర్గానికి సీఎం చంద్రబాబు రాక

### బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం

**ముఖ్యమంత్రి రాకతో దుర్గం అభివృద్ధికి బాటలు**

**ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 30న రాయదుర్గం నియోజక వర్గం బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు గ్రామానికి విచ్చేయును న్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హెలిక్యాప్టర్ ల్యాండ్ కావడానికి కావాల్సిన స్థలాన్ని స్థానిక అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి, సీఎం పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాల్గవ సారి ముఖ్యమంత్రి అయిన తరువాత సీఎం చంద్రబాబు మొట్టమొదటి సారిగా రాయదుర్గం

03





## విద్యాశాఖలో హై అలర్ట్..

### నేడు అనంతకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కోన శశిధర్ రాక

- మిడ్ డే మీల్స్.. విద్యార్థుల హాజరు పట్ల అప్రమత్తం..
- ఎఫ్ ఏ 1, ఎఫ్ ఏ 2 మార్కులు, అపార్ ఆన్లైన్ నమోదుపై టెన్షన్..
- అనంత జిల్లా కలెక్టర్ గా పనిచేసిన అనుభవం..
- నాడు విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి.. నేడు ఉపాధ్యాయుల్లో గుబుల్ గుబుల్..
- ప్రవీణ్ ప్రకాష్ మార్క్ ఉండకపోవచ్చని ఆశాభావం

04

## రాజ్యాంగంతో దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమాన హక్కులు

**ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పాటించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్:** ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా దేశంలో ప్రజలందరికీ స్వేచ్ఛ, సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం, భారత రాజ్యాంగమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కొనియాడారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథం అని,భారతదేశంలో మనం పుట్టామంటే ఎన్నో జన్మల పుణ్యఫలం, మన తల్లిదండ్రులు చేసిన పుణ్యంతో మనం జన్మించామని అన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటించానని భారతదేశంలో 24 రాష్ట్రాలు పర్యటించానని, ఐదు నుండి ఏడు దేశాలను పర్యటించాలని వేరే దేశాలలో పర్యటించినప్పుడు మనం గమనిస్తే వివిధ రకాల ఆంక్షలు ఉంటాయని, అది మన భారతదేశంలో మనం ఎంత స్వేచ్ఛతో, ఆనందంగా ఉన్నామని తెలుస్తుందని అన్నారు. కొన్ని దేశాలలో భూమి కొనుగోలు చేయడానికి వీలు కాదని ప్రభుత్వం వారి నివాస గృహాలను ఏర్పాటు చేసి ఇస్తారని దానిలో ఉండాల్సిన పరిస్థితులు ఉంటాయని, మరొక దేశంలో అక్కడి ధర్మాన్ని పాటించాలని, మరొక దేశంలో కొన్ని సంవత్సరాలు ఆర్మీలో పని చేసే

02



## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత..

### జిల్లా కలెక్టర్ టియస్. చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** భారత రాజ్యంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడూ తన వంతుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టియస్. చేతన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ భారత రాజ్యాంగ పీఠం చదివి కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత "న్యాయ చట్టాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని "ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, వివిధప్రభుత్వ శాధికారులు, కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ద్వారా ప్రజలు అనేక హక్కులను

02

### ప్రపంచానికే ఆదర్శంగా

# భారత రాజ్యాంగం

### మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచానికే ఆదర్శంగా భారత రాజ్యాంగం నిలుస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ్ భాస్కర్ రెడ్డి కమీషనర్ నాగరాజు లతో కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ 1949లో భారత రాజ్యాంగాన్ని ఆమోదించి జనవరి 26, 1950న అమల్లోకి తీసుకువచ్చారన్నారు,ఈ ప్రక్రియ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు పట్టిందని,డ్రాఫ్ట్ కమిటీలో అనంతపురం జిల్లాకు చెందిన కల్లూరు సుబ్బారావు,నీలం సంజీవరెడ్డి లు ఉండటం జిల్లా వాసులుగా మనమంతా గర్వించదగ్గ విషయమన్నారు. ఇదే రోజు లా డే కూడా



జరుపుకుంటారన్నారు. నేడు దేశంలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఓటు హక్కు లాంటి హక్కులు అందరికి లభిస్తున్నాయి అంటే అది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల మాత్రమే సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్ తరాలకు రాజ్యాంగ విలువ తెలియచేద్దామని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, కమల్ భూషణ్, రహంతుల్లా ,అనిల్ కుమార్ రెడ్డి, అభూసాలేహా, చంద్రమోహన్ రెడ్డి,లాలూ, శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఈఈ రాధాకృష్ణ, డిఈలు నరసింహులు, సత్యనారాయణ తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, డివిజన్ విజిలెన్స్ కమిటీ అధ్వర్యంలో సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు పోరాట సమితి ప్రతినిధులతో కలిసి స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న బి.ఆర్ భారతరత్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం రాజు మాట్లాడుతూ మన భారతదేశంలో అత్యంత విలువైన, గౌరవప్రదమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సారధ్యంలో రచించి 1949 నవంబర్ 26న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ కు అప్పగించినట్లు తెలిపారు. రాష్ట్రపతి రాజ్యాంగాన్ని ఆమోదించగా అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రజలే ప్రభుత్వాలను పాలించుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. ఇంత గొప్ప అవకాశాన్ని భారతరత్న అంబేద్కర్ మనకు అందజేయడం గర్వనీయమని కొనియాడారు. మనందరం డాక్టర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తికి కట్టుబడి ఉండాలని దళిత ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ డివిజన్ విజిలెన్స్ కమిటీ సభ్యులు కొకుంట్ల రవి, వార్డు సభ్యులు రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కొకుంట్ల సురేష్, తాలూకాఉపాధ్యక్షులుఎం. మారెన్న,హమాలి సంఘంనాయకులు పాల్గొన్నారు.

### ఈ నెల 30న దుర్గానికి

## సీఎం చంద్రబాబు రాక

▸▸ మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఆయనే స్వయంగా పింఛన్లను పంపిణీ చేయడానికి వస్తున్నందుకు చాలా ఆనందంగా వుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆరు నెలల్లోపే మారుమూల ప్రాంతమైన రాయదుర్గానికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. 2014–19 లో కుప్పం నియోజక వర్గం కంటే రాయదుర్గం నియోజక వర్గం అభివృద్ధికి ఎక్కువ నిధులు ఇచ్చి ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతోనే ఆయనకు ఈ ప్రాంత ప్రజల పట్ల వున్న చిత్తశుద్ధి అవగతం అవుతోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ టీడీపీ అభివృద్ధి పనులు కొన్ని పూర్తి అయ్యాయని, మరికొన్ని వివిధ కారణాల రీత్యా అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. ఇప్పుడు వాటిని పూర్తి చేసుకోవడం దుర్గం అభివృద్ధికి కావాల్సిన మరిన్ని కొత్త కార్యక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఆయన ద్వారా వరాలు పొంది రాయదుర్గం సమగ్ర అభివృద్ధికి, సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామన్నారు. అంతే కాకుండా గతంలో చెప్పిన విధంగా లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించినపుడే నాకు సంతృప్తి అన్నారు. అది నెరవేర్చడానికి ముఖ్యమంత్రి పర్యటనను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసుపులేటి రాజు, ముల్లంగి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### జోనల్ స్థాయి వ్యాసరచన పోటీలలో తృతీయ బహుమతి సాధించిన మధుశ్రీ

**మధుశ్రీని అభినందించిన ఎంఈఓ మల్లారెడ్డి, హెచ్ఎం వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం**



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి మధుశ్రీ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కడపలో జోనల్ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తృతీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, గైడ్ టీచర్ ఇమామ్ సాబ్ పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ అనంతపురం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో మధుశ్రీ పాల్గొన్నది. అందులో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచనలో మంచి ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించింది. మంగళవారం కడపలో నిర్వహించే ఉమ్మడి అనంతపురం జిల్లాలతోపాటు కడప, చిత్తూరు జిల్లాల జోనల్ స్థాయి వ్యాసరచన పోటీలలో మధుశ్రీ తృతీయ బహుమతి సాధించి కడప డీఈఓ మీనాక్షి, డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి, ఆర్జేడి ఆఫీస్ ఏడి అరుణ్ కుమార్ చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసా పత్రం అందుకున్నారని పేర్కొన్నారు. తృతీయ బహుమతి సాధించిన మధుశ్రీని ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ రుద్రయ్య, హెచ్ఎం వెంకటప్రసాద్, గైడ్ టీచర్ ఇమామ్ సాబ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

### కార్తీకమాసం ఆఖరి మంగళవారంతో ముత్యాలమ్మ దేవతకు పూజలు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం నందు ఎస్సీ కాలనీలో వెలిసియున్న ముత్యాలమ్మ గ్రామ దేవతకు మంగళవారం ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకమైన అలంకరణతో ఆకుపూజలు, వివిధ రకాల పుష్పాలతో,అమ్మవారికి పట్టు చీరలు పసుపు, కుంకుమ ఒడి బియ్యంతో అమ్మవారికి మొక్కుబడులు భక్తులు సమర్పించారు. గ్రామ దేవత ముత్యాలమును భక్తిశ్రద్ధలతో పూజిస్తే గ్రామంలో పాడిపంటలతో ప్రజలు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని, భక్తులు కోరిన వరములు తీరుస్తుందని ఆలయ పూజారి తెలియజేశారు.

### జాతీయ సాహస శిబిరంలో మెరిసిన మెడికోలు

▸▸ మొదటి పేజీ తరువాయి

వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రమాదాల బారిన ప్రజలను రక్షించడానికి ఈ శిబిరంలో శిక్షణ ఉపయోగపడు తుందని తెలిపారు. పది రోజులలో విద్యార్థులు రాక్ క్లైంబింగ్, రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్, రివర్ రాఫ్టింగ్ లాంటి క్రీడలలో శిక్షణను, శిక్షణ పత్రాన్ని తీసుకోవడం విద్యార్థులకు ఒక వరమని తెలిపారు. విద్యార్థులను మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్, ఆచార్య డాక్టర్ తెలుగు మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు అభినందించారు.

### ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవం




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కన్నుల పండుగగా నిర్వహిస్తున్న 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని కుందుర్పి మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మండల పరిషత్ పాఠశాల ముందున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీల నాయకులు వేరువేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, రాధాస్వామి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుశీల రాజు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని విలువల బడుల్లోనూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2015లో భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 125వ జయంతి సంవత్సరంగా ఆయన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన కేంద్రప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని, 2015 నుంచి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### పశువుల షెడ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీడీఓ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా నిర్మిస్తున్న గోకుల్ పశువుల షెడ్ల నిర్మాణ పనులను ఎంపీడీ నిర్మల కుమారి తనిఖీ చేశారు. పరిధిలోని సలకం చెరువు, రాచేపల్లి, నాయనవారిపల్లి గ్రామాలలో ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న పశువుల షెడ్ల నిర్మాణ పనులను ఎంపీడీఓ నిర్మల కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దిష్ట గడువు లోపల షెడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని లబ్దిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### కెనాల్ నీరు సక్రమంగా పారేందుకు అనునిత్యం నిఘా ఉంచాలి... ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో హెచ్.ఎల్.సి. కెనాల్ నీరు సక్రమంగా పారేందుకు సంబంధించిన అధికారులు నిఘా ఉంచాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో హెచ్.ఎల్.సి. అధికారులుతో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ హెచ్.ఎల్.సి. కెనాల్ నీటి పారుదల గురించి రైతులు లష్కర్ల మీద ఆధారపడినారని పేర్కొన్నారు. అట్లుగా కుండా ఎ.ఇ., డి.ఇ.లు కూడా కెనాల్ నీరు పారుదల విషయంలో రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. త్వరలో కెనాల్ నీరు పారుదల విషయంలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. కెనాల్ నుండి సుబ్బరాయ సాగర్ కు నీరు సరిగా పారడం లేదని, ఈ నేపథ్యంలో సంబంధించిన అధికారి నిర్లక్ష్యం వీడాలని చెప్పారు. అంతేకాకుండా బుక్కరాయసముద్రంలోని నారాయణప్ప కుంటకు కెనాల్ నీరు వదలాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పేర్కొన్నారు.

### కేజీబీవీ పాఠశాలకు ఆర్డిటి సంస్థ రూ.22వేలు విలువచేసే ప్రింటర్ వితరణ



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక కేజీబీవీ పాఠశాల కు ఆర్డిటి సంస్థ ప్రింటర్ ను మంగళవారం పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ మల్లారెడ్డి, ఎస్.ఓ నాగరత్నబాయి, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు ఎటిఎల్ సురేంద్ర, సిఈఓ చన్నరాయుడు, పాల్గొని కేజీబీవీ విద్యార్థులకు ఎస్ఓ నాగరత్నబాయి ఆర్డిటి సంస్థను అడిగిన వెంటనే 22వేల రూపాయలు విలువ చేసే ప్రింటర్ ను ఉచితంగా అందించడం జరిగింది. అనంతరం ఆర్డిటి అధికారులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ అనేది పేదవారికి ఎంతో ఉపయోగమని, ఎడ్యుకేషన్ పరంగా గానీ, ఇల్లు లేని పేదవారికి ఇంటి నిర్మాణాలను ఉచితంగా నిర్మించుటకు అలాగే బాగా చదువుకునే పేద విద్యార్థులకు వారికి ఉచితంగా విద్య అందించే సంస్థ ఆర్డిటి సంస్థ అని, కరువు జిల్లా అయిన అనంతపురం కు ఎన్నో సౌకర్యాలను ఉచితంగా కల్పించిన సంస్థ ఆర్డిటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, ఆర్డి సుబ్బారావు, ఏటీఎల్ సురేంద్ర, సిఈఓ చనరాయుడు ఎస్ఓ నాగరత్నం బాయి ఉపాధ్యాయురాలు ఫరీదా, ధనలక్ష్మి, కవిత, అనిత, వందన, వరలక్ష్మి, విద్యార్థినులుతదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి

**- కూడేరు ఎంపీడీవో కుళ్లాయ్ స్వామి**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల చోళ సముద్రం గ్రామ పంచాయతీ లోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంపీడీవో కుల్లాయి స్వామి స్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే చాలా పెద్దది అని, భవిష్యత్తులో ఎదురయ్యే సవాలను ఊహించి రాజ్యాంగంను రచించారు అని తెలిపారు. రాజ్యాంగ పరిషత్ లో తెలుగు వాళ్లు ప్రధాన పాత్ర పోషించారు అని మన రాజ్యాంగంలో మనకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులను పిల్లలకు తెలియజేశారు. మన రాజ్యాంగం స్వాతంత్రపు హక్కు, స్వేచ్ఛ, సమానత్వపు హక్కులను తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లా స్వామి, ఏపీవో తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు సుగుణ, రవి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించు కొని అనంతపురం జిల్లాలోని హైరిస్కు గ్రూపు వారికి మరియు హెచ్ఐవి బాధితులకు రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు, ఈ ముగ్గుల పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి గారు మరియు జిల్లా ఎయిడ్స్ టీ బి అధికారి డా. అనుపమ జేమ్స్ ముగ్గుల పోటీలను తిలకించి అందులో విజేతలను ప్రకటించారు. విజేతలకు ప్రపంచ ఎయిడ్స్ దినమున బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని వివరించారు. తదుపరి డిసెంబర్ 1న జరగబోయే వరల్డ్ ఎయిడ్స్ డే నీ ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా సర్వోన్నత అధికారి మరియు జిల్లా కలెక్టర్ హాజరవుతారని అని తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ డే ముఖ్య ఉద్దేశం హక్కుల మార్గాన్ని అనుసరించండి, నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదం ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు.తదుపరి జిల్లా ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ . అనుపమ జేమ్స్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి క్లస్టర్ ప్రోగ్రాం అధికారి భాస్కర్ గారు మాట్లాడుతూ రాబోయే వరల్డ్ ఎయిడ్స్ డే, క్యాండిలైట్, ఐఈసీ కార్యక్రమాల్ని 15 రోజులు పాటు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి డెమో త్యాగరాజు, డి.వై హెచ్.ఈ.ఓ గంగాధర్, ఎ న్ పి వీరాంజనేయులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ,ఎల్.డబ్ల్యు.న్ డీ.ఆర్.పి.,విహాన్ స్టాఫ్, ఇతర సంస్థలు పాల్గొనడం జరిగింది.

## అహుడ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం...

### రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. వాటి ఫలాలను అందరికీ అందిద్దాం..

**అహుడ చైర్మన్ టి సి వరుణ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. వాటి ఫలాలను అందరికీ అందిద్దాం అని అహుడ చైర్మన్ టి సి వరుణ్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అహుడా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం అహుడ కార్యాలయ అధికార సిబ్బందితో చైర్మన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ టీసీ వరుణ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అహుడ కార్యాలయ అధికార సిబ్బంది పనిచేయాలన్నారు. జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిలాష ప్రతిబింబించేలా అహుడ సంస్థను అందరి సమన్వయంతో అభివృద్ధి పథాన పయనింప చేద్దామన్నారు. అనంతరం అహుడా సంస్థలో ఉన్న సమస్యలను లోటుపాట్లను చైర్మన్ టీసీ వరుణ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అహుడ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష సీకేడీ ఎగుమతులు సాధించిన కియా ఇండియా




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రారంభించినప్పటి నుండి 1,00,000 యూనిట్ల సికెడి వాహనాలను ఎగుమతి చేసే మైలురాయిని అధిగమించినట్లు కియా మోటార్స్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ జున్సు చో తెలిపారు.భారతదేశాన్ని ఒక కీలక ఎగుమతి కేంద్రంగా స్థాపించడానికి కంపెనీ చేస్తున్న ప్రయత్నాలను ఈ విజయం నొక్కి చెబుతుందనీ ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కంపెనీ సీకేడీ ఎగుమతుల్లో 50 శాతం వాటాను కలిగి ఉన్న కియా కార్పొరేషన్‌కు కీలక ఎగుమతి కేంద్రాలలో ఒకటిగా ఇది కియా ఇండియాను మరింత హైలైట్ చేస్తుందన్నారు.కియా ఇండియా 2024లో ఉజ్బెకిస్తాన్, ఈక్వెడార్ మరియు వియత్నాం మార్కెట్లలో 38,000 సికెడి యూనిట్లను ఎగుమతి చేయాలని భావిస్తోందన్నారు. సెల్టోస్, సోనెట్ మరియు కారెన్‌లను కలిగి ఉన్న కియా ఇండియా లైనప్ మార్కెట్ సామర్థ్యం మరియు పోటీ ధరలకు ఈ విజయం నిదర్శనం అని చెప్పారు.

## శేఖరా పక్కాఫ్రాడ్!!

» మొదటి పేజీ తరువాయి

6, 7కు మధ్యలో తన పేరు రాసేసుకొని చక చక 13 నుండి సంతకాలు చేసేశాడు. అలా అని ఇక్కడ ఆయన విధుల్లో భాగంగా పని ఏమన్నా చేశాడా అంటే అది లేదు కార్యాలయానికి రావడం వెళ్లడం తప్ప మరొకటి లేదు అన్నది ఎవరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు. అయితే ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే ఇదే అటెండెన్స్ రిజిస్టర్‌లోని ఆయన సంతకాలను ఆసరాగా పుట్టపర్తి మున్సిపాలిటీలోను అంతా ఆయనే బాస్ అన్నట్లుగా అనంతపురం నగరపాలక కమిషనర్ నుండి ఎలాంటి డ్యూటీ సర్టిఫికెట్ లేకుండానే థంబ్ వేసుకొని ట్రెజరీకి జీతాలు పంపుకున్నాడు. అది ఎలా సాధ్యమైంది అనుకుంటే పుట్టపర్తి మున్సిపాలిటీలో డిఈఈ కే ( డి డి ఓ గా ) అదనపు పవర్ ఉంటుంది అన్నది కొందరికి తెలుసు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అయినప్పటికీ అక్కడ పోస్ట్‌కు ఆయన జిల్లా అధికారి. దీంతో అక్కడున్న మూర్తికి థంబ్ పవర్ ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో శేఖర్‌కు అది బాగా కలిసి వచ్చినట్లు అయింది. అనంతపురం నగరపాలక సంస్థలో డిప్యూటేషన్ పై విధుల్లో చేరినప్పటికీ అక్కడున్న ఆ థంబ్ పవర్ ఇంకా శేఖర్ చేతిలో ఉండడంతో ఇలా తప్పు



### అతనిపై ఆరోపణలు ఉన్నాయి జాయిన్ చేసుకోలేదు

**నగరపాలక కమిషనర్ నాగరాజు**

మీరు చెబుతున్న ఆ డిఈ శేఖర్ పై పలు ఆరోపణ రావడంతో ఆయనను ఇంకా జాయిన్ చేసుకోలేదని నగరపాలక కమిషనర్ నాగరాజు అంటున్నారు. మరి అటెండెన్స్‌తో సంతకాలు ఎలా పెట్టారని 'మేజర్ న్యూస్' కమిషనర్ దృష్టికి తీసుకొని పోగా అలా ఎలా చేస్తాడు అది చాలా పెద్ద తప్పు. ఆ విభాగానికి చెందిన సూపరింటెండెంట్ ఇంజనీరు ఈ విషయాన్ని చూసుకోవాలి, అలా జరిగి ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలి కదా అంటూ కమిషనర్ 'మేజర్ న్యూస్'కు సమాధానం ఇచ్చారు. మరి కమిషనర్‌కే పంగనామాలు పెట్టిన ఈ డి ఈఈ శేఖర్ పై ఏ మేరకు చర్యలు తీసుకుంటారో చూడాలి.

మీద తప్పు చేసి ఉన్నతాధికారులకే పంగనామం పెట్టాడని తెలిసింది. మరి ఈ విషయంపై ఆ శాఖ ఉన్నత అధికారులు, పుట్టపర్తి జిల్లా కలెక్టర్, అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.




# విద్యాశాఖలో హై అలర్ట్..




## నేడు అనంతకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ రాక

**మిడ్ డే మీల్స్.. విద్యార్థుల హాజరు పట్ల అప్రమత్తం..**

**ఎఫ్ ఏ 1, ఎఫ్ ఏ 2 మార్కులు, అపార్ ఆన్లైన్ నమోదుపై టెన్షన్..**

**అనంత జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం..**

### నాడు విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి.. నేడు ఉపాధ్యాయుల్లో గుబులు గుబులు..

**ప్రవీణ్ ప్రకాష్ మార్క్ ఉండకపోవచ్చని ఆశాభావం**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఐదీ గంటలకు అలవాటుపడ్డ విద్యాశాఖలో హై అలర్ట్ గంట మోగింది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ బుధ, గురువారాల్లో ఉమ్మడి అనంత జిల్లా లో పర్యటన ఖరారైంది. అయితే ఆయన రూట్ మ్యాప్ తెలియకపోవడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. జిల్లాలోని ఏ పాఠశాలను ఆయన తనిఖీ చేస్తారో తెలియక ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు అన్ని మండల విద్యాశాఖలను అప్రమత్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు తమ వద్ద సంపూర్ణ సమాచారాన్ని అందుబాటులో పెట్టుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎఫ్ ఏ1, ఎఫ్ ఏ2 మార్కులను ఆన్లైన్లో నమోదు చేసి ఉండాలని, అపార్ ఐడి జనరేషన్‌లో విద్యార్థుల వివరాలు సరిగా ఉన్న విద్యార్థులందరికీ ఐడీలను జనరేట్ చేసి ఉండాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. మిడ్ డే మిల్స్ మొదలు విద్యార్థుల హాజరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**నాడు విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి.. నేడు ఉపాధ్యాయుల్లో గుబులు గుబులు..**

అనంతపురం జిల్లా కలెక్టర్గా కోన శశిధర్ జిల్లా వాసులకు ఎంత సుపరిచితు ల్లో ఆయనకు కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా అంతే సుపరిచితం. ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ గా పని చేసిన ఆయన కు అనంత జిల్లా భౌగోళిక స్వరూపం, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉంది. ఆయన జిల్లా సర్వోన్నతాధికారిగా పనిచేసిన సమయంలో నాడు విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించారు. పదవ తరగతి ఫలితాల్లో అనంత జిల్లాను ముందు వరుసలో నిలపాలన్న సంకల్పంతో ఆయన పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్టడీ అవర్స్ పెంచడం మొదలు మెటీరియల్ వరకు ఆయన పర్యవేక్షించారు. ఆ సమయంలో ఉపాధ్యాయులపై కొంత ఒత్తిడి తీసుకొచ్చిన మాట కూడా వాస్తవమే. అదేవిధంగా అనంత ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమయ్యారు. జిల్లాస్థాయిలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించిన ఘనత కూడా కోన శశిధర్ కు దక్కుతుంది. ఈ విధంగా విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఆయనకు అనంత విద్యాశాఖ పై సంపూర్ణ పట్టు ఉంది. ఇదే నేడు ఉపాధ్యాయుల్లో గుబులు కు కరణమవుతోంది. కలెక్టర్ గా పని చేసిన సమయంలోనే విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన ఇప్పుడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో అనంత జిల్లా కు రావడం మరింత ఆసక్తి కలిగిస్తోంది. ఈ పర్యటనలో ఆయన ఎన్ని ఆకస్మిక తనిఖీలు చేస్తారు..? జిల్లా విద్యాశాఖ అభివృద్ధికి ఎలాంటి సూచనలు ఇస్తారు..? మొద్దు నిద్ర వీడని కొందరు ఉపాధ్యాయులు, మరికొందరు విద్యాశాఖ అధికారులపై ఎలాంటి చర్యలతో బెత్తం ఝలిపిస్తారో..?

**ప్రవీణ్ ప్రకాష్ మార్క్ ఉండకపోవచ్చని ఆశాభావం..**

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా పర్యటనకు వస్తున్నారు అంటేనే అనేకమంది ఉపాధ్యాయులు ఎంఈఓ లు, ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారుల్లో తెలియని భయం కనిపిస్తోంది. గత వైసిపి ప్రభుత్వం లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా మూడు దఫాలు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ప్రవీణ్ ప్రకాష్ కొన్ని విపరీత ధోరణులకు పోయారన్న అపవాదు ఉపాధ్యాయ వర్గాల్లో ఉంది. ఉపాధ్యాయులను, ఎంఈఓ లను, డీఈఓ ను, చివరికి ఆర్ జె డి ని కూడా బాహాటంగా ఆయన దూషణలు ఆడారు. వెనువెంటనే సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ కావడం పట్ల కూడా ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర మనస్థాపానికి గురయ్యాయి. తప్పు చేసిన వారి పట్ల చర్యలు తీసుకోవచ్చు కానీ.. మరి ప్రవీణ్ ప్రకాష్ తరహాలో ఉండకూడదని ఇప్పటికీ ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతూనే ఉన్నారు. అయితే ప్రస్తుత ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మార్క్ ఆ విధంగా ఉండదన్న ఆశాభావం కూడా ఉపాధ్యాయుల్లో కనిపిస్తుండడం గమనార్హం. విద్యాశాఖ సంస్కరణలు వాటి అమలు విషయంలో కోన శశిధర్ నిక్కచ్చిగా ఉంటూనే.. ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవిస్తారన్న అభిప్రాయం ఆయన పట్ల ఉంది. ఏదేమైనా.. తొలిసారి ప్రిన్సిపల్ సెక్రెటరీ హోదాలో వస్తున్న కోన శశిధర్ పర్యటన ఉపాధ్యాయులకు మోదం అవుతుందో..? ఖేదం అవుతుందో..? వెయిట్ అండ్ సి.

# బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసేలా చొరవ చూపండి

**– అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు విజ్ఞప్తి**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బేడ, బుడగ జంగాల ప్రజలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసేలా చొరవ చూపాలని అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు బేడ,బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు. రెండో డివిజన్ బింద్ర కాలనీలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందచేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ బేడ,బూడగ జంగాలకు కులాస్థులకు ఎస్సీ సర్టిఫికేట్లు అందేలా రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకు టిడిపితరఫున లేఖ రాయాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోల్లో బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు సిరిగిరి నారాయణస్వామి, శిరిశాల అంజి, శిరిశాల రాంబాబు,శిరిశాల మల్లీ బలగోల్ల చిన్న మారెన్న, మోతి దస్తగిరి,బలగోల్ల లక్ష్మన్న తాటికొండ కదిరప్ప ,శిరిశాల రమేష్, రుద్రాక్షల ఆంజనేయులు, శిరిశాల శేఖర్ ,బలగోల్ల కుల్లయప్ప, మోతి రాము, మోతి మాధవ,శిరిశాల పవన్ ,సిరిగిరి సూరి ,సిరిగిరి జమ్మయ్య, మోతి లోకేష్, పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలలో భాగంగా స్థానిక అంబద్కర్ భవన్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆంజనేయులు, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, లేపాక్షి వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, పులిమితి సర్పంచ్ అశ్వతప్ప, జనసేనా శివ, విక్కీ పాల్గొన్నారు. క్రైస్తవ యువజన నాయకులు శామ్ బాబు, ప్రభు, జానీ, వరుణ్ చిన్నా, పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖ గ్రంథాలయం నందు భారత రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి ఆర్ మల్లికార్జున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నిర్వహించడ మైనది. గ్రంథాలయ అధికారి మల్లికార్జున భారత రాజ్యాంగ పీఠికను పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ పీఠిక ఆమోదించగా 26 జనవరి 1950న అమల్లోకి వచ్చింది అని అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది అని రాజ్యాంగాన్ని ఆమోదించిన 75ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివప్ప, నాగేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం నాగలక్ష్మి గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాణం...మార్గ నిర్దేశం

**– మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ విగ్రహం వద్ద 75 రాజ్యాంగ దిన మహోత్సవంను మంగళవారం గ్రామ సర్పంచ్ పార్వతి ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు నిర్వహించారు. రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతిక కాదు ఒక జాతి జీవన విధానం నిరంతర చైతన్య స్ఫూర్తి అనే నినాదమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్న విషయాలను తెలుపుతూ రాజ్యాంగ నిర్మాణం – మార్గ నిర్దేశం గా సర్పంచ్ పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్,మడకశిర చంద్రమోహన్, సాకే లక్ష్మీనా రాయణ, బైపి రెడ్డి వెంకటేష్,ఎర్ర కొండ,ఫకీరప్ప రామాంజనే యులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ హేమలతకు జాతీయ స్థాయి అవార్డు

**– ఐఎంఏ నేషనల్ అవార్డుకు ఎంపికైన అనంతపురం డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత**

**– హైదరాబాద్‌లో డిసెంబర్ 27న అవార్డు ప్రదానోత్సవం – దేశ వ్యాప్తంగా తరలిరానున్న వైద్యులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి డిప్యూటీ ఆర్.ఎం.ఓ (రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్) డాక్టర్ జి.హేమలత జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జాతీయ స్థాయి అవార్డుకు డాక్టర్ హేమలతను ఎంపిక చేశారు. ఈ మేరకు ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ అనిల్ కుమార్ జె నాయక్ మంగళవారం ప్రకటించారు. డిసెంబర్ 27న హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్ – ఉత్సవ్-2024 వేదికపై ఆమె ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వి.అశోకన్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్ హేమలత.జి. విధి నిర్వహణలో నీతి, నిజాయతీ, నిబద్ధతతో వ్యవహరిస్తారు. ఆస్పత్రి అభివృద్ధితో పాటు రోగులు, వారి సహాయకుల కోణంలో ఆలోచిస్తూ మెరుగైన సేవలందించేందుకు పరితపిస్తారు. ముఖ్యంగా ప్రభుత్వాస్పత్రికి వచ్చే వారంతా పేద, మధ్య తరగతి వర్గాల వారే కావడంతో వారికి ఆస్పత్రిలో సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి సాదకబాధకాలను మానవీయ కోణంలో ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేసారు. చేస్తున్నారు. ఐఎంఏలోనూ ఇప్పటికే వివిధ హెూదాల్లో అందించిన సేవలను గుర్తించిన ఐఎంఏ పెద్దలు జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేయడంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది.

# సీఎం చంద్రబాబు హయాంలోనే శాస్త్ర శాంకేతిక విధానాలలో రాష్ట్రం ముందడుగు..

**– మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి**



**శింగనమల,మేజర్ న్యూస్ :** శాస్త్ర శాంకేతిక విదానాలలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలియ జేశారు. శింగనమల మండలంలోని పెరవలి గ్రామంలో యుమిక్ డ్రోన్ కంపెనీ వారు గ్రామానికి వచ్చి డ్రోన్ డెమో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్రోన్ వల్ల కలిగే ప్రయోజనాలను పెరవలి గ్రామస్తులకు తెలియజేశారు. శింగనమల మండలం పెరవలి గ్రామాన్ని ఆదర్శనం గా తీసుకొని ఈ పథకాన్ని దీని ఆవశ్యకతను రైతులకు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం పార్టీలకు అతీతంగా 10 టెన్త్ పాస్ అయిన వారికి డెమో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈసందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మారుతీ నాయుడు మాట్లాడుతూ పెరవలి గ్రామానికి అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎనలేని సేవ చేస్తున్నారని అన్నారు. దాదాపుగా 20 సంవత్సరాల నుండి ఎవరికీ ఏ ఇబ్బంది రాకుండా ఆదర్శ పంచాయితీగా తీర్చి దిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించారని మారుతి నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిదానంద నాయుడు, రహంతుల్లా, రాము, నాగరాజు,పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## గొల్లాపురంలో భారత రాజ్యాంగ దినోత్సవం



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని గోల్లపురం గ్రామంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గంగాధరప్ప ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, దళితులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో అన్ని వర్గాల వారు అన్నింటిలో రాణించాలన్న ఉద్దేశంతో ఎంతో దృఢ సంకల్పంతో అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని గంగాధరప్ప తెలిపారు.( ప్రస్తుతం భారత రాజ్యాంగాన్ని రాజకీయ నాయకులు కలుషితాన్ని చేసి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా భారత రాజ్యాంగాన్ని సక్రంగా అమలుపరిస్తే అందరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు.



## 75వ భారత రాజ్యాంగ దినోత్సవం

పరిగి మేజర్ న్యూస్ :75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మడకశిరలో అంబేద్కర్ విగ్రహానికి వైస్సార్సీపీ నాయకులు రేకులుకుంట హనుమంతరాయప్ప పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఎల్‌డివో లలితా బాయి, జెడ్పిటిసి చంద్రకుమర్ హాజరయ్యారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధులు మహత్మగాంధీ, రాజ్యాంగ కరదీపిక పత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను ఎంపీడీవో దివాకర్ చేయించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు దేశంలో ప్రజలందరికి స్వేచ్ఛ, సమాన హక్కులు పొందగలుతున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగ సూత్రాలు, విలువలను ప్రతి ఉద్యోగి పాటించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆకుతోటపల్లి వద్ద ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అమృత్ సరోవర్ పనుల వద్ద నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో కూడా డిఎల్‌డీవో లలితా బాయి, ఎంపీడివో దివాకర్, పంచాయితీ కార్యదర్శి అశోక్‌బాబు పాల్గొని ఉపాధి హామీ కూలీలతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని అన్ని పంచాయితీ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో ఏవో శ్రీనివాసరావు, ఎంఈవో వెంకటస్వామి, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో సాయి మనోహర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గృహ మంజూరు కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అవకాశం ప్రభుత్వ లభించే అవకాశం కల్పించిందని తెలిపారు. లబ్ధిదారులు ఆయా గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ అని సంప్రదించి వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇంటి కొరకు దరఖాస్తు చేసుకునేవారు లబ్ధిదారుని ఆధార్ జిరాక్స్, తండ్రి లేదా భర్త ఆధార్ జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్స్, లబ్ధిదారుని భర్త బ్యాంకు ఖాతాల జిరాక్స్, ఆదాయ ధ్రువీకరణ పత్ర జిరాక్స్, సైట్ డాక్యుమెంట్ జిరాక్స్ (అందుబాటులో ఉంటే), ఉప కులముతో కూడిన కులం సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, లబ్ధిదారుని ఆధార్ కార్డు జిరాక్స్లు సంతకం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు..

-సర్పంచ్ గంగాదేవి నరసింహా మూర్తి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా అన్ని వర్గాలకు మతాలకు కులాలకు న్యాయం జరుగుతోందంటే ఆనాటి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించడంతోని ఆయన ఆశయాలతో ఈనాడు ముందుకు సాగుతున్నామని మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాజ్యాంగ సూత్రాలను పాటిస్తామని ప్రమాణం చేశారు. సచివాలయ ఉద్యోగులు, స్థానిక పంచాయితి సిబ్బంది, సర్పంచ్ గంగాదేవీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేత్కర్ భారతావనికి రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛను ఇచ్చారని, నేడు ప్రతి ఒక్కరు రాజ్యాంగం వలన తమ హక్కులను కాపాడుకుంటు, తమ మనుగడ సాధిస్తున్నారన్నారు. అదేవిధంగ ప్రతి ఒక్కరు రాజ్యాంగ పరిరక్షణకు పాటు పడాలని, ప్రతి ఒక్కరు తమ హక్కుల గురించి తెలుసుకుని, భవిషత్ తరాలకు రాజ్యాంగం యొక్క విశిష్టతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ఆటల పోటీలను నిర్వహించి అందులో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. రాజ్యాంగ నిర్మాత అంబే ద్కర్ ఆశయ సాధన అనుసరించే విధానం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఇప్పటినుంటే రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేం ద్రప్రసాద్, నంజుండప్ప, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## మాజీ మంత్రిని కలిసిన పట్టణ అధ్యక్షులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ హృదయ పూర్వకంగా సోమందేపల్లి పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ శ్రీనివాసులు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. మంగళవారం పెనుకొండలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త కెవి ఉషశ్రీ చరణ్ ని కలిసి పట్టణంలోని పార్టీ అభివృద్ధి నాయకులు, కార్యకర్తలు ఐక్యత పలు సమస్యలపై చర్చించి పార్టీ బలోవితానికి గల కారణాలపై క్షుణ్ణంగా తెలియజేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు ఆదినారాయణ రెడ్డి, ఇమామ్ వలి, కొంనతట్టుపల్లి సూర ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలో కేంద్రమంత్రిని కలసిన పరిటాల శ్రీరామ్..



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి ధర్మవరపు ఇంచార్జ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తనయుడు పరిటాల శ్రీరామ్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ మోహన్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ను, కేంద్ర మంత్రివర్యులు కార్యాలయం లో, గౌరవ పూర్వకంగా కలిశారు.

## జోనల్ లెవెల్‌లో ప్రతిభ చూపిన నసనకోట ఎంజెపి విద్యార్థి

-విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ అమీనా బేగం..



**రామగిరి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జోనల్ లెవెల్ లో విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో సత్యసాయి జిల్లాకు చెందిన నసనకోట మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని అక్షయ (9వ తరగతి) అత్యంత ప్రతిభ చూపినట్టు ప్రిన్సిపాల్ అమీనా బేగం తెలిపారు. ప్రిన్సిపాల్ అమీనా బేగం మాట్లాడుతూ మంగళవారం కడపలో జరిగిన జోనల్ లెవెల్ కాంపిటీషన్లో విద్యార్థికి ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో ద్వితీయ బహుమతి వచ్చినట్లు ఆమె తెలిపారు. జోనల్ లెవెల్ లో ప్రతిభ చూపిన విద్యార్థినిని, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రిన్సిపాల్ అమీనా బేగం అభినందించారు.

## విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన అవసరం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బూదిలి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వృత్తి, విద్యా శిక్షకులు అయినటువంటి శిల్ప, ప్రమీల, ఆనంద్, ఎపిజిబి బ్యాంకు నందు అసిస్టెంట్ మేనేజర్ సహాయంతో 9, 10వ తరగతి విద్యార్థులకు బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బ్యాంకు నందు అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖర్ బ్యాంకు సేవల గురించి విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. విద్యార్థులు చాలా శ్రద్ధతో ఎన్నో విషయాలు ఆసక్తిగా తెలుసుకున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించారు. అనంతరం ఎస్ సెల్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయుడు ఉమ్మల చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో కుల ,మత ,జాతుల మధ్య విభేదాలకు తావు లేకుండా ముందుకు సాగుతున్నామంటే దానికి కారణం భారత రాజ్యాంగమే మూలాధారమని అటువంటి మహోత్సవ మైన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మాల చంద్రశేఖర్ , మీనుగు కాశప్ప, బీదాల నారాయణస్వామి, బాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని వైసీపీ ఎస్సీఎస్టీ నాయకులు పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సం దర్భంగా వైసీపీ ఎస్సీఎస్టీ నాయకులు కళాజ్యోతి సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశంలో ప్రతి ఒక్క రాజకీయ వేత్త, ప్రతి ఒక్క కులస్థులు విద్యావేత్తలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఆదర్శంగాతీసుకుని ఆయన ఆశయ సాదనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌడప్ప, దేవరకొండ రమేశ్, కుణుతూరు గోపాల్, అజంతకిష్ట, గుజ్జల నల్లప్ప, శివ, బొమ్మన్న, వెంకటరమణస్వామి, కేశగాళ్ల కృష్ణమూర్తి, నామాల రామాంజినేయులు, మేకల నరసింహులు, లక్ష్మీనారాయణ, బాబయ్య, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లో మరమత్తుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్కో ఏఈకొండారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకు ఉం టుందన్నారు. కావున శాంతినగర్, మున్సిపల్ కార్యాయియలం, కదిరిగేటు, చంద్రబాబునగర్, శివానగర్, కేశవనగర్, చిన్నూరు, గొట్లూరు ప్రాంతాలో విద్యుత్సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు సహకరిం చాలని ఆయన కోరారు.

## ఘనంగా 75వ భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 75వ భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని గోరంట్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో గోరంట్ల మండల తహశీల్దారు జి మారుతి కార్యలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు భారత రాజ్యాంగం యొక్క విశిష్టత గురించి తెలియచేస్తూ భారత రాజ్యాంగ హక్కులను మరియు పౌరుల యొక్క బాధ్యతలను వివరించారు. ఈ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సేవ కోసమే అని, కార్యాలయ సిబ్బంది అందరు ప్రజలకు సహకరించి వారి సమస్యలు శాంతి యుతంగా పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని టిడిపి కార్యాల యంలో రాజ్యాంగ దినోత్స వం ఘనంగా టిడిపి నాయకులు కార్యక ర్తలు అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహిం చుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు అన్ని వర్గాలకు కులాలకు మతాలకు న్యాయం జరుగుతుందంటే ఆరోజు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినందుకే, ఈరోజు ప్రతి ఒక్కరు హక్కులను ఉపయో గించుకుంటున్నారని అలాంటి మహోన్నత వ్యక్తి అయిన రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతగానో ఆనందోస్తామని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్ర, వెంకటేష్, సూరి, శివప్ప, క్రిష్టప్ప, బుజ్జప్ప, ఆకుల రమణ, ఏరా స్వామి, ఆంజనేయులు, రామాంజి, నాగరాజు, సజ్జరాయుడు, శంకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణ రెడ్డి, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో సచివాలయం యందు సర్పంచ్ పంచ రత్నమ్మ, కార్యదర్శులు, రాజ్యాంగ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ బిర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. వారు సూచించిన బాటలో అందరూ నడవాలన్నారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఈవో రామకృష్ణ, ఈఓ ఆర్ డి శకుంతల, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత్ రాజ్యాంగ దినోత్సవం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు సమక్షంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. బొగ్గలపల్లి లో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామన్నారు. 1949లో రాజ్యాంగం అంగీకరించడం జరిగిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ఈ రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శి గా నిలుస్తోంది. నల్లమాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సర్పంచ్ రామావత్ భారతి, తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ శంకర, మైలే రామచంద్ర, డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, ఎం. రవికుమార్, ఎరికే నరసింహులు, డీలర్ రిటైర్డ్ ఎస్సై మాదారపు నారాయణ స్వామి, సోను, తెలుగు యువత నాయకులు నితీష్ కుమార్ నాయక్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యా ర్థులకు రాజ్యాంగ విలువలు రాజ్యాంగం స్థాపనకు చేసిన అంశాలపై విద్యార్థులకు తెలియ జేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఆ పాఠశాల ఉపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న బొగ్గలపల్లి లో ప్రధానోపాధ్యాయురాలు రీనా చౌహన, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



అగళి మేజర్ న్యూ స్ : మండల పరిధిలోని పి. బ్యాడిగెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రార్థన సమావేశంలో ఉపోద్ఘాతాన్ని, ప్రవేశికను, ప్రతిజ్ఞను సామూహికంగా చదవడం జరిగింది. పార్లమెంటును పరిచయం చేస్తూ విద్యార్థుల చేత "మాక్ పార్లమెంటును" నిర్వహిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు పాల్గొన్న వకృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడమైనది. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగీశ్వరుడు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్వేత, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వీధి దీపాల ఏర్పాటు



మడకశిర మేజర్ న్యూస్: మునిసిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన టిడిపి నాయకులు కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించడం జరిగినది వీధి దీపాలు వేయించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటిడిపి నాయకులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు.

## వెలిగిన వీధి దీపాలు..



**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిర మున్సిపాలిటీ పరిధిలోగల చీపులేటి గ్రామంలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెదేపా నాయకులకు తెలియజేయడంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు తెదేపా నాయకులు వెంటనే స్పందించి వీధి దీపాలు లేని చోట కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జాజప్ప,కాలనీ నరసింహమూర్తి, నారపరెడ్డి, రియల్ ఎస్టేట్ నరసింహమూర్తి,బీరప్ప,నరసింహారెడ్డి, రంగధామప్ప, సెక్రటరీ రవి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను చైతన్య పరిచేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం




**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని మరికొమ్మదిన్నే, ఎన్. పి. కుంట గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు జే సనావుల్లా ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమి సంహారక మందులు, రసాయన ఎరువులు వాడకం తగ్గించి నాణ్యమైన తక్కువ పెట్టుబడితో వ్యవసాయం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వరి, వేరుశనగ, కంది, టమోటా పంటలలో అనుసరించవలసిన మేలైన సాగు పద్ధతులు గురించి అవగాహన కల్పించడం జరిగింది.జిప్సం 200 కేజీలు ఎకరాకు వెదజల్లే నాణ్యమైన అధిక దిగుబడిని సాధించాలని వివరించడం జరిగింది. సహజసిద్దంగా లభించే పశువుల ఎరువు జనుము, జీలుగు వంటి సేంద్రియలను పాటించి నేల ఆరోగ్యం కాపాడుకోవడం కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత రైతుల కు ఉందని సూచించడం జరిగింది. నానో యూరియా నానో డీఏపీ ట్రైకోడెర్మవిరిడి వాడకం యొక్క లాభాలు ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా. రబి పంటలకు భీమా ప్రీమియం తప్పని సరిగా ప్రతి రైతు చేయించుకోవాలని ఒక్కనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, లక్ష్మీనారాయణ విహెచ్ఎలు ప్రత్యూష, యుగంధర్, ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కొనసాగిద్దాం

### – తహశీల్దార్ రామనాథరెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్: రాజ్యాంగం పవిత్ర గ్రంథం లాంటిదని తహసిల్దార్ రామనాథ రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగం రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి తహసిల్దార్ రామనాథరెడ్డి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ75 ఏళు పూర్తయిందని, నాటి నుంచి నేటి వరకు భారతదేశం ప్రపంచంలో అనేక రంగాలలో అభివృద్ధి తో పాటు, వివిధ రంగాలలో అదే స్ఫూర్తితో ముందుకు సాగుతుందన్నారు. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజానీకానికి ఓ కర దీపిక లాంటి దని తహసిల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని ఓ కొలమానంగా తీసుకుని అడుగుల వేయడం భారతదేశ ఔన్నత్యాన్నికీ నిదర్శనం అన్నారు. భారత దేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అదే స్ఫూర్తితో భావితరాలకు అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని తహసిల్దార్ రామనాథ రెడ్డి భావితరాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది రామకృష్ణా రెడ్డి,చంద్రారెడ్డి, హరి, లక్ష్మీ నరసప్ప, కంప్యూటర్ ఆపరేటర్ కులశేఖర్ రెడ్డి, ు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### –విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన సర్వీసెస్ శాఖ, యువజన జాగృతి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, సామాజికవేత్త డాక్టర్ మదన్ కుమార్ పాల్గొన్నారు. యువజన జాగృతి అధ్యక్షులు వెంకటేష్ , కళాశాల ప్రిన్సిపల్ వెంకట ప్రసాద్, స్పేస్ కాలేజ్ కరస్పాండెంట్ ప్రశాంత్, జిల్లా యువజన సర్వీసెస్ శాఖ అసిస్టెంట్ మేనే జర్ చిగిచెర్ల శ్రీనివా సులుహాజరయ్యారు .

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ వంటి వారు ప్రపంచ దేశాల రాజ్యాంగాలను క్రోడీకరించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకు అందించారని, ఆ రాజ్యాంగం ఆమోదం పొందిన రోజునే రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. రాజ్యాంగంలో మనకు అనేక హక్కులు కల్పించారని వాటితో పాటు పౌరులుగా మనకు కొన్ని బాధ్యతలు కూడా ఉన్నాయని తెలిపారు.ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతా యుతంగా జీవించగలిగితే అదే మనం రాజ్యాంగ నిర్మాతలు ఇచ్చే అత్యుత్తమ నివాళి అని తెలివారు. అలాగే పుణ్యత ప్రతిభ కనబరిచిన టువంటి విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి కారులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఎన్ సి సి పిఓ కవిత, నెహ్రూ యువ కేంద్ర జాతీయ యువ కార్యకర్త వాసుదేవ్, విద్యార్థినులు పాల్గొన్నారు.



## అహుడా చైర్మన్‌ను అభినందించిన ప్రముఖులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆహుడా చైర్మన్ టి సి వరుణ్ ను అతని కార్యాలయంలో మంగళవారం కలిశారు. పుట్టపర్తి సాయి ఆరామం గంగాధర్, జనసేన నాయకుడు పూల శివప్రసాద్, తో పాటు పలువురు టిడిపి జనసేన, నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టిసి వరు ణ్ ను ఆహుడా చైర్మన్ పదవి వరించడం పట్ల తమకు ఎంతో సంతోషంగా ఉందని, పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించి పదవిని అప్పజెప్పడానికి ఆయన క్రమశిక్షణ, నిబద్ధతే కారణమని వారు తెలిపారు.

## సామాన్యుల రక్షణ రాజ్యాంగం

### – ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: 75 వసంతాల మన రాజ్యాంగం మన తోడు, నీడ, సామాన్యులకు రక్షణ గోడ భారత రాజ్యాంగం అని పలువురు దళిత మేధావులు పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ 75వ వసంతోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించి దేశంలో అందరూ సమాన హక్కులు పొందాలని రాజ్యాంగాన్ని రచన చేశారని పలువురు దళిత మేధావులు తెలిపారు. రాజ్యాంగం రూపొందించడం తో, తాను అర్జించిన జ్ఞానాన్ని దేశ ప్రజల, అభ్యున్నతి కోసం ధారపోసిన ప్రజాస్వామ్యవాది ఆయన అన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్, కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం గురించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, తహసీల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, అధికారులు భావన్న, కిష్టప్ప, ఆనంద్, శ్రీరాములు, లక్ష్మీపతి, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## – డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భారత రాజ్యాంగ రూపకర్త డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ వి రత్న పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న అన్నారు. ఈ రోజున ప్రజాస్వామ్యానికి మరియు రాజ్యాంగ పాలనకు అంకితమైన రోజుగా రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 75 వసంతాలు పూర్తిచేసుకున్న




సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు. మనం ఈరోజు భారతదేశంలో ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే అది ఒక్క భారత రాజ్యాంగం యొక్క గొప్పతనమే అని తెలియజేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. మన రాజ్యాంగం మనస్ఫూర్తి అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగం విలువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ఐలు మహేష్, వలి, రవికుమార్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లూ, కార్యాలయం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనంగా ఆదాయం పొందే అవకాశం కల్పించాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉచిత విద్యుత్తు కోసం ఉద్దేశించి నటువంటి రూఫ్ టాప్ సోలార్ స్కీమ్ – పిఎమ్ సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన అమలపై డీఎల్సీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్సీఈ సురేంద్రబాబు, సంప్రదాయ తర ఇంధన వనరుల అధికారి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
పీఎం సూర్య ఘర్ , ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 13న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఏడాదిలో కోటి గృహాలు ఈ పథకం పరిదిలోకి తేవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా, 30 లక్షల ఇళ్లలో ఈ పథకాన్ని మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో అమలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి సోలార్ గ్రామాలను ఎంపిక చేయాలన్నారు. జిల్లాలోకొన్ని గ్రామాలను సోలార్ విలేజస్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ గ్రామాల్లో 100 శాతం ఇళ్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తాయి. సోలార్ గ్రామాలకు కేంద్రం రూ. 1 కోటి సాయం ప్రకటిస్తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తితో వినియోగదారుడు అదనంగా ఆదాయం పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా పొందడమే కాకుండా తాను వినియోగించుకోగా మిగలిన విద్యుత్ తో అదనంగా ఆదాయం పొందే పరిస్థితి రావాలని, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గృహానికి నెలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, డిఆర్డిఏ పిడి నరసయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నగరంలోని జీసెస్ నగర్లోని యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఎన్యస్యస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అన్నారు. అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చుని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చుని.. ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించినవే అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ .వి .ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు.

1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగం ఆమోదం పొందితే, 1950 జనవరి 26 నుంచి భారత్లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి .శ్రీనివాసులు,ఏఓ శ్రీనాథ్,ఎన్ .యస్.యస్పిఓలు జి.ఆనంద్ బాబు,యస్.పురుషోత్తం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం : ఎమ్మెల్యే



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే అత్యున్నత స్థాయి ఉన్నందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు.వ్యక్తి గౌరవాన్ని,జాతీయ సమైక్యత ను సంరక్షిస్తు, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి, 26 నవంబర్, 1949న మన రాజ్యాంగ పరిషత్తు లో ఎంపిక చేసుకొని,శాసనంగా రూపొందించారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి,దేశ ఖ్యాతి ప్రపంచ పటంలో ఉన్నత శిఖరం ఉండేందుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో టీబీ వ్యాధిపై అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని యనమలపల్లి వృద్ధాశ్రమంలో వృద్ధులకు టీబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా టీ బీ సూపర్వైజర్ , హబీబ్ బాషా ఆధ్వర్యంలో టిపి ఏ విధంగా సోకుతుంది దాని వలన కలిగే అనర్థాలు, సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరు అంశాల పైన క్షుణ్ణంగా వివరించారు. టీ బి తో పాటు లెప్రసి, ఎత్తు బరువు చక్కెర వ్యాధి శాతము తదితర పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం సుహాసిని, టిబి హెల్త్ విజిటర్ రాజేశ్వరి ఆశా వర్కర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, తాడిమర్రి

## 12వ వార్డులో ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య సేవలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ ఆదేశాల మేర కు మంగళవారం మునిసిపాలిటీ పరిధిలోని 12వ వార్డు రహమత్ బీ ఆద్వర్యంలో వైద్య సేవలు అందించడానికి ఆరోగ్య రథం రావడం జరిగిందని 12వ కౌన్సిలర్ షేక్ రహమత్ బీ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రహమత్ బీ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా స్థానిక నియోజకవర్గ ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ ఆరోగ్య రథంను పంపుతూ ప్రజల ఆరోగ్యానికి దోహదం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## 28న రాయల చెరువులో ఉచిత కంటి వైద్య శిబిరం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణ యందు ఈ నెల 28వ తేదీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు లయన్ లియో క్లబ్ సభ్యులు తెలిపా రు. ఈ ఉచిత కంటి వైద్య పరీక్షలలో పాల్గొన దలచిన వారు ఉదయం 8 గంటలకు, రేషన్ లేక ఓటర్ కార్డు, ఆధార్ కార్డు 2చొప్పున నకళ్ళు, మూడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావలసిందిగా వారు కోరారు.

# మాదక ద్రవ్యాలు ప్రాణాలను హరిస్తాయి

**- ధర్మవరం ఎక్సైజ్ సిఐ చంద్రమణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాలు ప్రాణాలను హరిస్తాయని ధర్మవరం ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల యందు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐతోపాటు ఎస్సై చాంద్ బాషా నాగరాజు సిబ్బందితో కలిసి విద్యార్థులకు మాదక ద్రవ్యాలు ఉపయోగము, నష్టాలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారక ద్రవ్యాలు, నాటు సారాయి, అక్రమ మద్యం, అక్రమ రవాణా చట్ట ప్రకారం నేరమవుతుందని తెలిపారు. వీటిపై గురించి వారి విషయాలను కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. వీటి వాడకం వలన మానవ శరీరంలోనికి జరిగే మార్పులు గురించి దానివల్ల జరిగే దుష్పరిమాణాలు గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చట్టాలను వాటిపై గల శిక్ష కాలాన్ని కూడా ఈ సదస్సులో వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి భవిష్యత్తులో మాదక ద్రవ్యాలను వాడబోమని తెలుపుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రశాంతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ అభివృద్ధికి ఉపయోగపడాలి..

**-శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని కుటుంబానికి సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత సి ముత్యాలప్ప పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాడుగుల నరసింహశాస్త్రి హాజరయ్యారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకున్నప్పుడు రాజ్యాంగబద్ధంగా ప్రజలను పాలిస్తాయని విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆయన సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి 500 చొప్పున బహుమతి అందజేశారు. అలాగే రెండో బహుమతిని నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి 400 రూపాయలు ప్రోత్సాహ బహుమతిగా అందజేసి పిల్లలను ఆనందింపజేశారు. అలాగే భారత దేశ అభివృద్ధికి రాజ్యాంగం ఏ విధంగా ఉపయోగపడుతుంది దాని గురించి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ కళాశాలలో ఘనంగా

# రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** శ్రీ బాలాజీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా ఎ వీరభద్రప్ప మాట్లాడుతూ మనం జరుపుకుంటున్నటువంటి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మనం రాజ్యాంగం పట్ల బాధ్యతాయుతమైన హక్కులను కలిగి ఉండాలని విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జడ్జి శైలజ కంపల్లే రాజ్యాంగ వ్యవస్థపైన న్యాయబద్ధమైన గౌరవాన్ని కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. సుదర్శన్ మాట్లాడుతూ మంచి నడవడికను, పెద్దల పట్ల గౌరవాన్ని, బాధ్యతను కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. నవేరా రెహ్మాన్ మాట్లాడుతూ ఫేస్బుక్లో రీల్స్ ద్వారా జీవితాన్ని పాడు చేసుకోకుండా మంచి చదువులు బాగా చదువుకుని, జీవితాన్ని బాగు పరుచుకోవాలని, విద్యార్థులకు తెలియజేశారు. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను, గురువులను గౌరవించటం గురించి జీవితంలో ఏవిధంగా ఎదగాలి అనే విషయాన్ని గురించి విద్యార్థులకు తెలిపారు. బ్రహ్మానంద రెడ్డి టూ టౌన్ ఎస్ఐ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కును భాధ్యతగా వినియోగించుకుని అందరూ కలిసికట్టుగా ముందుకు నడవాలని విద్యార్థులకు చాలా చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పివోలు ప్రియాంక, శ్వేత, రమణ, రాజు, ఇతర అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ

# నిర్మాతకు ఘన నివాళులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** భారతరత్న రాజ్యాంగ నిర్మాత అయిన బిఆర్ అంబేద్కర్ కు విగ్రహానికి టిడిపి నాయకులు ఘన నివాళులర్పించారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్డీఏ కూటమి దళిత సంఘాలు నాయకులు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ సిబ్బంది కలిసి విద్యార్థులకు బాలలకు రాజ్యాంగం అనే పుస్తకములను పంపిణీ చేయడం జరిగింది. పట్టణము నందు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవ కార్యక్రమాలు ప్రజలను చైతన్యపరిచిన వ్యక్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్, బిజెపి రామకృష్ణ, చిన్న వెంకటరాముడు, టిడిపి, బిజెపి, జనసేన కూటమి దళిత సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ రిజర్వు స్థలాలను కాపాడండి



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపాలిటీలోని రిజర్వు స్థలాలను చాలా వరకు ఇప్పటికే కబ్జాలకు గురయ్యా యని వాటిని కాపాడాలని సీపీఐ నియోజకవర్గకార్యదర్శి ముసుగు మధు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... పట్టణంలో చాలా సర్వేనెంబర్ లలో రిజర్వు స్థలాలను కబ్జాలు చేశారన్నారు. కేతిరెడ్డి, వైఎస్ఆర్, ఇందిరమ్మకాలనీ, తుంపర్తికాలనీలలో కూడా అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వీటిపై ఉన్నతాధికారులు స్పందించి అన్యక్రాంతం కాకుండా కాపాడాలన్నారు. అదే విధంగా మున్సిపల్ ప్లానింగ్ అప్రూవల్ లేకుండా భవనాలు నిర్మిస్తున్న మున్సి పాలిటీ ఆదాయానికి గండికొడుతున్నా అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిసు న్నారన్నారు. అనంతరం కమిషనర్కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయకార్యదర్శి రమణ,చేనేత కార్మికసంఘం జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు వెంకటనారాయణ, వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సకల రాజా, నాయకులు శ్రీదర్, పోలా లక్ష్మీనారాయణ. బాలరంగయ్య భుజంగం శ్రీనివాసులు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా గోరంట్ల మండల స్థాయి లో ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత పాఠశా లల విద్యార్థి, విద్యార్థు లకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ఉర్దూ ఉన్నత పాఠశాల గోరంట్లకు చెందిన 8వ తరగతి చదువుచున్న విద్యార్థిని కె అర్ఫకు ప్రథమ స్థానం, బాలికల ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని దీపికకు ద్వీతీయ బహుమతి, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జశ్వంత్ నాయక్ మరియు మాంటిస్సోరి విద్యార్థిని ఇజిని 9వ తరగతికి తృతీయ బహుమతి దక్కింది. అనంతరం ఎంపిడిఓ నరేంద్ర చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఇఓ గోపాల్, ఇంచార్జ్ హెచ్ఎం చంద్రకళ, వివిధ పాటశాలల ఉపాధ్యాయులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు పిఎస్ పద్మావతి, రూట రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఫైరోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు బహుమతి పొందిన విద్యార్థిని కె ఆర్ఫాను మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుబినాకు అభినందించారు.

## టిడిపి ఆధ్వర్యంలో

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆ మహనీయుని సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ మహిళల ఆర్థిక పురోభివృద్ధికి పిఆర్‌డిఎస్ తోడ్పాటు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ మహిళలకు చేయూతనందించి వారిని ఆర్థిక పురోభివృద్ధి వైపు నడిపించడమే ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ లక్ష్యమని ఆ సంస్థ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పరిధిలోని పెడపల్లి గ్రామంలో మంగళవారం పలువురు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, అవహోటా, స్టిట్టటంగ్ జర్మనీ వారి సహకారంతో, బుక్కపట్నం, కొత్తచెరువు పుట్టపర్తి గ్రామాలలోని మహిళలు పి ఆర్ డి ఎస్ నందు టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం మూడో విడతలో 47 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. పుట్టపర్తి కొత్తచెరువు ,బుక్కపట్నం మండలాలలో గతంలో మొదటి విడతలో 27 మందికి రెండో విడతలో పదిమందికి దర్జీ పెద్ద మిషన్ మోటారుతో ఉన్న మిషన్లు. పంపిణీ చేసినట్లు తెలిపారు. కుట్టడం వలన మహిళలు అలసట చెందకుండా వేగవంతంగా పనులు జరిగే విధంగా ఈ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా విశేష్ భక్తులు దక్షిణాఫ్రికాకు చెందిన లలితా జవ హీర్ లాల్ , స్కాట్లాండ్కు చెందిన



యాంజెలా డెక్సవ్ , హాంకాంగ్ మీరియా వారి చేతుల మీదుగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఎస్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డ, పద్మావతి, భారతి, టైలరింగ్ కోచ్ వినుత, కంటి నిపుణులు డాక్టర్ బషీర్ అహమ్మద్ గ్రామ పెద్దలు హాజరైయ్యారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులు శిక్షణతో పాటు తక్కువ కాలంలో అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇప్పిస్తూ గుణాత్మకమైన దర్జీ వృత్తిని నేర్పి. మంచి మిషన్లు పంపినీ చేసి నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సహకారం వలన మేము మా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తామని వారు తెలిపారు.

# హరీష్ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లా డుతూ భారతదేశ ప్రజలు దేశంపై ఉంచుకున్న ఆకాంక్షలు, ఆశయాలు, కోరికలు గురించి బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ పీఠికలో స్పష్టమైన అక్షరాలలో రచించారని తెలిపారు. భారత రాజ్యాంగానికి ఆత్మగా, హృదయంగా పీఠికను పిలుస్తామన్నారు. మారుపేర్ల ఒక పేరు మూల తత్వం, మరొకటి పరిచయం, ఇంకొకటి ఉపోద్ఘాతం ఈ పదాలు వివరించిన విధంగానే పీఠిక రాజ్యాంగంలోని సర్వస్వానికి ఒక సారాంశంగా చెప్పు కోవచ్చని తెలిపారు. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన



గ్రంథం అన్నారు. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయా లను నిర్వచించిందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో విద్యార్థులు చేసిన గేయాలు, నృత్యాలు, డ్రామా అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యాధికారుల సమీక్షా సమావేశం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డా అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్బంగా డా అనుపమ జేమ్స్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధి నందు కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ప్రతి ఒక్క కేసును తొలిదశలోనే గుర్తించడం వల్ల. అంగవైకల్యం నుంచి రక్షించవచ్చని ,అలాగే కుష్ఠు వ్యాధి గురించి ప్రజలకు ఉన్న అనుమా నాలు అపోహలు ను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని తెలిపారు . ముఖ్యంగా కుష్ఠు వ్యాధి అతి సాధారణ మైనదని. కుష్ఠు వ్యాధి ఏ దశలో వున్నా 6 నెలలు , లేదా 12 నెలలు. బహుళ ఔసుధ చికిత్సతో నయమతుందని తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందులు ఉచితంగా లభిస్తా వని తెలిపారు . కుష్ఠు వ్యాధి వల్ల స్పర్శ కోల్పోయి అంగవైకల్యం ఏర్పడి వారు జిల్లా కుష్ఠు వ్యాధి అధికారి సంతకంతో ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టు కొంటె 6 వేల రూపాయల పెన్షను పొందవచ్చని అలాంటి అర్హత కలిగిన వారిని గుర్థించి వారికీ సహకరించాలని సిబ్బందిని కోరారు ,అలాగే అంగవైకల్యం ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు ద్వారా నయం చేయడం జరుగుతుందని అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డి పి యం ఆర్ కార్యక్రమాలు చేపట్టాలని డా అనుపమ జేమ్స్ తెలిపారు. ఈ సమావేశం నందు సిబ్బంది డా గంగాధర్ రెడ్డి , పారామెడికల్. అధికారి. నాగన్న , హెచ్ ఈ ఓ. సత్యనారాయణ , పారామెడికల్ అధికారులు , రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మరియు ఇతర కార్యాలయ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించగా జనవరి 26 1950 నుంచి రాజ్యాంగ ము అమల్లోకి వచ్చిందని భారత రాజ్యాంగం వల్ల దేశంలో



ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉన్నదని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్ , ఇన్చార్జి డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసులు విజయభాస్కర్ రెడ్డి , హెచ్ ఈ ఓ సత్యనారాయణ, పీఎంఓ నాగన్న, సీనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి...

## – వైఎస్ఆర్ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేశ్ కుమార్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఫీజు రీఎంబర్స్‌మెంట్ పేరుతో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరువీధుల లోకేష్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్ఐఓ



కార్యాలయ ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. జిల్లాలోని డిగ్రీ, ఇంటర్ చదువుతున్న వేల మంది విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పేరుతో కళాశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు ఈ కూటమి ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్ లో ఉంచడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రాక్టికల్స్ పరీక్షలు జరుగుతున్న సమయంలో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సంబంధించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాలేదని, ఖచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి కళాశాల ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ఇలాంటి కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేస్తూ.. ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై వెంటనే స్పందించి అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్‌యూ నగర కార్యదర్శి మహ్మద్ అబ్బాస్, అరుణ్ కుమార్, అమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు నందు అవార్డు మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు,5 లక్షల ప్రమాద బీమా, తక్షణ సాయం కింద పదివేల రూపాయలు మట్టి ఖర్చులకు పార్టీ అందిస్తుందని తెలియజేయడం జరిగింది. తాము వార్డు పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతుంటే నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజల సైతం స్వచ్ఛందంగా టీడీపీ సభ్యత్వాన్ని పొందడానికి ముందుకు వస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే కందికుంట ఆదేశాల మేరకు మరింతగా సభ్యత్వ నమోదు చేపడతామని మాజీ కౌన్సిలర్ హనుమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలలో రాజ్యాంగ దినోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ నరేంద్ర కుమార్, ఎంపీ డీవో ఆఫీస్ నందు ఎంపీడీవో అంజనప్ప, జడ్పీ హైస్కూల్ లో శిరీష, రామాంజులు యాదవ్, కస్తూర్బా బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్ రిహానా, గ్రంథాలయం నందు సుజాత లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగం ఆమోదించి నేటితో 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో, రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ శేషు, జయరాములు మాట్లాడారు. రాజ్యాంగం విశిష్టత తెలియ పరుస్తూ దేశ ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య ఘనతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి దేశ ప్రజలందరికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, హోదాల్లో అవకాశాల్లో సమానత్వమును చేకూ రిస్తూ వ్యక్తి గౌరవాన్ని జాతీయ ఐక్యత ను మరియు సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాత్వ త్వాన్ని పెంపొందించటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలనీ కోరుకుంటూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్ హించుకున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు శేషు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జయరాం, రాజు సత్తి, నాగభూషణం, బాలాజీ లక్ష్మి నారాయణ, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంగళ వారం పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జే మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొర్రకొడు కుంటన్న, కుడేరు మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నారాయణపురం లక్ష్మన్న, జరిపోతుల కొల్లన్న మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. తొమ్మిది మంది సభ్యులతో ఒక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీకి చైర్మన్గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యవహరించి ఇతర దేశాల చట్టాలను రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశం విభిన్న జాతులు విభిన్న సంస్కృతులు విభిన్న మతాలు విభిన్న ఆచారాలతో సమ్మిళిత మైనటువంటి దేశం భారతదేశం అని అన్నారు. ఈ దేశానికి దేశ రక్షణకు దేశ ప్రజల సంక్షేమ హక్కులు కోసం సమగ్రమైనటువంటి శాసనం అవసరం అని భావించి రెండు సంవత్సరాల 11నెలల 11 రోజులపాటు అవిశ్రాంతంగా రాజ్యాంగాన్ని రచించి 1949 నవంబర్ 26వ తేదీ భారతదేశ పార్లమెంటు లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జవహర్లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ లాల్ బహుదూర్ శాస్త్రి అబ్దుల్ ఫరూక్ ఇతర దేశ నాయకులకు సమర్పిం చడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తారీఖున భారత రాజ్యాంగ దినోత్సవంగా భారతదేశ వ్యాప్తంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అలాంటి రాజ్యాంగ దినోత్సవాన్ని కూడేరు మండల కేంద్రంలో నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ముట్టాల శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పల్లి ఓబులపతి, బ్రహ్మయ్య, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి ఆశాది మారెన్న, ఆత్మకూరు అక్కలన్న, హరినాథ్, జెన్నే రామాంజనేయులు, ఇప్పేరు ఈశ్వరయ్య, ముద్దలాపురం తిరుపాలు, పెన్నోబులేసు కూడేరు ఎస్సీ సెల్ నాయకులు ఎం రామాంజనేయులు, జక్కా సాయికృష్ణ, జక్కా మధు, జక్కా వినోద్, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతు సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలి

### కలెక్టరేట్ ధర్నా కు తరలి వెళ్ళిన కౌలు రైతు సంఘం నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, పెద్ద ముస్తూర్ వెంకటేష్ డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి మంగళవారం ఉరవకొండ నుంచి కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అంద చేయాలని కోరారు. వ్యసాయ రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరించి కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు జ్ఞనమూర్తి, ప్రసాద్ నాయక్, అశ్వర్థ, నారాయణస్వామి, సురేష్, వన్నూరుస్వామి, తిమ్మప్ప తదితురులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను.. ప్రతి ఒక్కరూ గౌరవించాలి

### జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆశయ సాధనకు మనందరం కట్టుబడి ఉండాలని, రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించాలని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, సంఘం అధ్యక్షులు లేపాక్షి తెలిపారు. మంగళవారం జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జోగప్ప బావి వీధి నాల్గవ వార్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి మాట్లాడుతూ మనమంతా గర్వించదగిన రాజ్యాంగాన్ని రూపొందించడానికి అవిశ్రాంతంగా డాక్టర్ అంబేద్కర్ కృషి చేసినట్లు కొనియాడారు. ఆయనతో పాటు ఎందరో మేధావులు రాజ్యాంగం రూపకల్పనకు తోడ్పాటు అందించినట్లు గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని గుర్తు చేసుకోకుంటే మన రాజ్యాంగం ప్రస్తావనే ఉండదన్నారు. భారతరత్న అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగం రూపంలో ఒక గొప్ప బహుమతిని అందజేశారని తెలిపారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి తారతమ్యం లేకుండా సమన్యాయం పొందుతూ, స్వేచ్ఛ సమానత్వం అనే హక్కులను కలిగి ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు సోమశేఖర్, ట్రెజరర్ గంగోల రాజు, కార్యదర్శి రాజేష్, సంఘం సభ్యులు మోహన్, అజిత్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన దళిత కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్ గ్రేషియ చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

### దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జే మల్లికార్జున



**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తరగాసి పల్లి క్రాస్ వద్ద ప జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారంత ఎల్లుట్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబీకులు పని నిమిత్తం ఆటోలో వెళ్లి పని ముగించుకొని తమ తమ ఇండ్లకు తిరిగి వెళుతున్న సమయంలో ఆర్టిసి బస్సు ఆటో ను ఢీ కొట్టడము జరిగిందని ఆటోలో వెళ్ళుతున్న దళిత కుటుంబంనకు చెందిన కూలీలు అక్కడికక్కడే ఇద్దరు చనిపోవడం జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ వారిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగ మార్గం మధ్యహలో ఇద్దరు చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారని మొత్తం ఏడుమంది ఎల్లుట్ల గ్రామ నివాసులే చనిపోవడం జరిగింది. అందులో ఒకే కుటుంబానికి చెందిన భార్య భర్తలిద్దరు చనిపోవడం జరిగింది. వీరి మరణముతో కుటుంబీకులతో పాటు వారి పిల్లలు అనాధలుగ మిగిలి పోయారని గాయపడ్డ వారికి మెరుగైన సేవలు అందించాలని వారికి తక్షణ సాయం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వలని మరణించిన వారికి 20 లక్షల రూపాయలు కేటాయించి పిల్లలను చదివించే బాధ్యత, వారి కుటుం బాలలో ప్రభుత్వ ఉద్యోగాలు తక్షణమే కేటాయించాలని మరణించిన దళిత కుటుంబాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# 75వ రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా బాంసాఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75వ వసంతోత్స వం సందర్భంగా గుంతకల్ పట్టణంలో బాంసాఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై విద్యార్థులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పట్టణంలో అవగాహన ర్యాలీ చేయడం జరిగింది. హాజరైన వక్తలు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ప్రతి జీవికి భారత రాజ్యాంగం సర్వహక్కులు కనిపిస్తుందని కావున భారత రాజ్యాంగాన్ని అందరూ పాటించాలని రాజ్యాంగం గురించి విద్యార్థులకు స్కూళ్లలో పాఠ్యాంశంగా చేర్చాలని చెబుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాంసాఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఉజ్జినప్ప, అనంతపురం జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్ నాయక్, గుత్తి రైల్వే ఎంప్లాయ్ మధు, రైల్వే టిటి సాయి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కసాపురం వెంకటేష్ మాదిగ, వై ఆనంద మాదిగ, రాజ్యాంగ అవగాహన వేదిక గుంతకల్లు నాయకులు జింకల వేణుగోపాల్, గుంతకల్ ప్రభుత్వ హాస్పిటల్ సెక్యూరిటీ ఇంచార్జ్ ప్రవీణ్, నాగసముద్రం గ్రామానికి చెందిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకుడు గోవర్ధన్, సావిత్రిబాయి పూలే సంఘం నాయకురాలు భారతి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ధనుంజయ, కళాశాల ప్రిన్సిపల్ బోధన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కూడేరు అప్ గ్రేడ్ సిఐని కలిసిన తెదేపా దళిత నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ సిఐ రాజును, పి నారాయణపురం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ గతంలో ఎస్సై గా విధులు నిర్వహించి మండల ప్రజలలో మంచి గుర్తింపు పొందిన ఎస్సై రాజుగా గుర్తింపు పొందారని సిఐగా మరి తిరిగి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మన్న, మల్లికార్జున సిపిఐ, బీసీ సెల్ నాయకులు బోయ ఓబుళపతి, బోడి కొల్లన్న, మారెన్న, బెంగళూరు కొల్లన్న, వన్నూరు స్వామి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం మనందరికీ స్ఫూర్తిదాయకం

### ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం భారత పౌరులుగా మనందరికీ స్ఫూర్తిదాయకమని, రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వీరన్న, నాయకులు బసవరాజు, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్ర స్వామి, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా నాయకులు గడియారం స్తంభం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారతరత్న బి ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం గొప్ప వరంగా భావించాలన్నారు. దేశంలో రాజ్యాంగం స్ఫూర్తిగా పాలన సాగుతోందని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులతో పాటు బాధ్యతలు కల్పించడం మనందరి అదృష్టంగా గుర్తు చేశారు. రాజ్యాంగ విలువలను మనమందరం గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడికి గోవిందు, ఆసిఫ్, కరూర్ వెంకటేశులు, నిమ్మల రమణ, మూలగిరిపల్లి ఓబన్న, భీమ తదితరులు పాల్గొన్నారు.

# కూడేరు సిఐ రాజును కలిసిన కూడేరు మండల టిడిపి నాయకులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు సిఐగా బాధ్యతలు చేపట్టిన రాజును కూడేరు మండల టిడిపి నాయకులు మంగళవారం కలిసి శాలువా కప్పి పూలహారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకుడు కుసాల నాగరాజు మాట్లాడుతూ గతంలో కూడేరు ఎస్సైగా పనిచేస్తూ మండలంలో మంచి గుర్తింపు సంపాదించిన రాజు అందరికీ సుపరిచితులు అయ్యారని తెలిపారు. మరి ఇక్కడకు సిఐగా రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసాల నాగరాజు, ఆమిదాల రాము, దాసరి శ్రీరాములు, శివాజీ రావు, నాయుడు, కుమ్మర వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.





## రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్‌కు దళిత సంఘాల నాయకుల ఘన నివాళి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆయన ఆశయాలను చిత్తశుద్ధి తో కొనసాగించి నపుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్, ఎల్లన్న, రామన్న, చిరంజీవి, మలరాయుడు, సుబ్రమణ్యం, సుదర్శన్, రామంజి, స్వరూప్ కుమార్, సురేష్, కుళ్ళయప్ప, మధు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన దళితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోరాడుతాం

-జిల్లా ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలం తలగాసిపల్లి దగ్గర జరిగిన ఆటో ప్రమాదంలో చనిపోయిన 8 మంది దళిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కోసం పోరాడుతామని జిల్లా ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అఖిల పక్ష కమిటి నాయకులు మృతిచెందిన దళిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రోడ్డు మృతి చెందిన వారు అందరూ నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన వారేనని, ఆ కుటుంబాలకు తీరని శోకం మిగిలిందన్నారు. ప్రాణాలు తీసుకురాలేకపోయిన ప్రభుత్వం నుండి ఆ కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకునేలా, ప్రభుత్వం ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా అందించేలా ప్రభుత్వం, అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్, ఎల్లన్న, రామన్న, చిరంజీవి, ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి కుళ్ళయప్ప, రామంజీ, కేవీపీస్ నల్లప్ప,సి. తిరుపాలు, కొర్రపాడు రమణ,సర్పంచ్,గామస్తులు రామంజి , కాటమయ్య, రంగాపురం పుల్లప్ప , సోముల దొడ్డి నాగరాజు, మలారాయుడు, చంద్ర, ఈశ్వరయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సంను పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎప్పీ, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కెబి మధు మాట్లాడుతూ ఎంతో శ్రమించి డా.బిఆర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించారని కొనియారు. ఆ రాజ్యాంగంతోనే నేడు అందరూ హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం పొందుతున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, మహిళా అధ్యక్షులు స్వతంత్ర కుమారి,వీహెచ్‌పీఎస్‌మహిళా అధ్యక్షులు జయమ్మ జానకి రాముడు, జిల్లా అధ్యక్షులు,కళామండాలి అధ్యక్షులు పొప్పలకొండ పుల్లన్న,విద్యార్థి నాయకులు విజయభాస్కర్, చంద్రయుడు పద్మ,, మహాలక్ష్మి, వరాలు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కందిపంటలో తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలంలోని చియ్యేడు, పూలకుంట గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతుల కంది పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జె.శశికళ మాట్లాడుతూ ఖరీఫ్ కంది పంటలో ఎక్కువుగా మారకమచ్చలపురుగు ఆశిస్తోందని, పురుగు నివారణ కోసం ఆసిఫేట్ 1.5 గ్రామ్స్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. మారక మచ్చల పురుగు కాయను రంధ్రం చేసుకుని కాయాలోపల తింటూ ఉంటాయని, మొగ్గ దశలో దీని నివారణ కోసం ఒక లీటర్ 10,000 పి పి యం వేప నూనెను 200 ఎంఎల్ తీసుకుని ఒక ఎకరాకు తగు నీటిని కలిపి పిచికారి చేసుకున్నచో రెక్కల పురుగులను గ్రుడ్లను చిన్న వయసు పురుగులను నివారించవచ్చుననని ఆమె రైతులకు సూచించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నచో క్లోరిఫైయర్ ఫాస్ 500 ఎంఎల్ లేదా తయోడికార్డ్ 200 గ్రాములు లేదా నివల్యూరాన్ 200ఎంఎల్ ఒక ఎకరాకు పిచికారి చేసుకున్నట్లు సమగ్రంగా ఈ మారక మచ్చల పురుగులు నివారించువచ్చునని ఆమె సూచించారు. అనంతరం రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మురళీకృష్ణ, రైతు సేవా కేంద్రం సహాయకులు కవిత, శ్రావణి ,టీడీపీ నాయకులు లక్ష్మినారాయ,శ్రీనివాసులు ,గ్రామ రైతులు పాల్గొన్నారు.




## సామ్యవాద,లౌకిక పదాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం

సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సామ్యవాద,లౌకిక పదాలు తొలగించాలన్న పిటిషన్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 75 వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇటువంటి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించడం అభినందనీయమన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితులు అమలు ఉన్నప్పుడు రాజ్యాంగ సవరణ ద్వారా పీటికలో సామ్యవాద, లౌకిక పదాలను అదనంగా చేర్చడం జరిగిందన్నారు. లౌకిక సామ్యవాద పదాలపై అభ్యంతరాలు తెలుపుతూ బిజెపి రాజ్యసభ మాజీ సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి, బిజెపి అశ్విన్ ఉపాధ్యాయ, బలరాం సింగ్ విడివిడిగా పిటీషన్లు దాఖలు చేశారన్నారు. ఈ పిటిషన్ లపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం ఈనెల 22న రిజర్వ్ ఉంచిన తీర్పును సోమవారం తోసి పుచ్చుతూ కీలకతీర్పు ను వెలవరించిందన్నారు. ఈ తీర్పుపై సిపిఐ జిల్లా సమితి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు.

## ప్రయాణం ముఖ్యం కాదు.. సురక్షితంగా గమ్యం చేరుకోవడమే ముఖ్యం... సీఐ కౌలుట్లయ్య

ఓవర్ లోడింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం...ఎస్సై శరత్ చంద్ర





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని నాయనపల్లి క్రాసు సమీపంలో అనంతపురం తాడిపత్రి హైవే రహదారిపై సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో వాహనాల తనీఖీలు నిర్వహించినట్లు శింగనమల ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య, ఎస్సై శరత్ చంద్ర మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సు తప్పనిసరిగా వుంచుకోవాలని తెలియజేశారు. డ్రైవర్లందరు యూనిఫామ్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ప్రతీ ప్యాసింజర్ ఆటోను క్షుణ్ణంగా చెక్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఓవర్ లోడింగ్ ఉన్న వాహనాలను గుర్తించి ప్రయాణీకులను దింపి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యస్థానం చేరుకునేలా సూచనలు చేస్తున్నామని తెలిపారు. ప్రయాణం కాదు ముఖ్యం,సురక్షితంగా గమ్యం చేరుకోవడం, ప్రాణాలు ముఖ్యమని దిశానిర్ధేశం చేస్తున్నామని అన్నారు. సర్వీస్ రోడ్ నుండీ మెయిన్ రోడ్లపైకి వెళ్లేటప్పుడు మరియు జంక్షన్లలో వెళ్ళేటప్పుడు అటు ఇటు చూసి వెళ్లాలని తెలియజేశారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆటోలు, తదితర వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

## అంబేద్కర్‌కు దండోరా ఎమ్మార్పీఎస్ నాయకుల ఘన నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి దండోరా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప ఆధ్వర్యం లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించి... ఆచరణలో సమర్థవంతంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో కొనసాగుతోన్న ఆటోల ఓవర్ లోడింగ్ పై పోలీసుల స్పెషల్ డ్రైవ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ప్రతీ ప్యాసింజర్ ఆటోను క్షుణ్ణంగా పోలీసులు చెక్ చేస్తున్నారు. ఓవర్ లోడింగ్ ఉన్న వాహనాలను గుర్తించి ప్రయాణీకులను దింపి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యం చేరుకునేలా సూచనలు చేశారు. ప్రయాణం కాదు ముఖ్యం.... సురక్షితంగా గమ్యం చేరుకోవడం, ప్రాణాలు ముఖ్యమని దిశానిర్ధేశం చేశారు. సర్వీస్ రోడ్ నుండీ మెయిన్ రోడ్లపైకి వెళ్లేటప్పుడు మరియు జంక్షన్లలో వెళ్లేటప్పుడు అటు ఇటు చూసి వెళ్లాలని తెలియజేశారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆటోలు, తదితర వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## కులాల వర్గీకరణ సాధన కోసం ఉద్యమం



**రొళ్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలకరుల సమావేశంలో దండు వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన కోసం దండోరా ఉద్యమం ద్వారా మాదిగ ఉప కులాలు అవిశ్రాంత పోరాటం జరిపాయి షెడ్యూల్ కులాల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తక్షణమే బాధ్యతలు చేపట్టాలి అంటూ పలు విషయాల గురించి చర్చించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య వీరితోపాటు ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీనివాస్,డిహెచ్పిఎస్ అధ్యక్షులు ఎంఆర్,హనుమంతు,అధ్యక్షులు ఎన్ లక్ష్మీనారాయణ,ఎమ్మార్పీఎస్ నాయకులు కాంతరాజు,మోతిరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 15 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 104 మందిని అరెస్టు చేసి రూ.15,52,080/- నగదు సీజ్ చేశారు. మట్కాకు సంబంధించి 4 కేసులు నమోదు చేసి ఐదుగురిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 80,400/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 5,296 కేసులు నమోదు చేశారు. రూ. 13,44,535/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 624 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 128 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు.

# రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ..



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములో రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున విధులు మంజూరు చేస్తున్నట్లు తెదేపా మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని రంగా స్ట్రీట్ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను స్థానిక తెదేపా నాయకులతో కలిసి మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి రూ.2.50లక్షల ఉపాధి నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కు కాలనీవాసులు తరఫున నాయకులు ధన్యవాదములు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు బూత్ కన్వీనర్లు బెస్త రమేష్, బోయ జగన్నాథ్, బీరే శేఖర్, నిమ్మల ప్రసాద్, వార్డు సభ్యులు వేల్పుల వాసు, దేవి హరి, మృత్యుంజయ, మురళి కృష్ణ, ప్రకాష్, తుకారం, రమేష్, ప్రభాకర్, బండారు హరి పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లను అరికట్టండి

### - డిఈఓ ప్రసాద్ బాబుకు ఎస్ఎఫ్ఐ వినతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలో పట్టించుకోకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. స్థానిక డిఇఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దు పరమేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించి ఒక్కో విద్యార్థి నుంచి రూ. 5,500, రూ. 10,500 వరకు వసూలు చేస్తున్నారని, ఈ అక్రమ వసుళ్లను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పరమేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరాంజనేయులు చంద్రశేఖర్ మహేష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో మంగళవారం 11వ రోజు శ్రీ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ మస్తాన్ సహకారంతో అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, మధ్యాహ్నం కరస్పాండెంట్ మస్తాన్ కుటుంబ సభ్యులతో కలిసి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## చంద్రప్ప కుటుంబానికి అండగా ఉంటానని తిప్పేస్వామి భరోసా



గుడిబండ మేజర్ న్యూస్ :మండల పరిధిలో గల దాసరపల్లి గ్రామంలో గల చంద్రప్ప భార్య శిల్ప బావిలో పడి మరణించడంతో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె పార్థివదేహానికి నివాళులర్పించి వారి పిల్లలకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి.



## ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ నరేంద్ర కుమార్, ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో అంజనప్ప, జడ్పీ హైస్కూల్ లో శిరీష, రామాంజులు యాదవ్, కస్తూర్బా బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్ రిహానా, గ్రంథాలయం నందు సుజాత లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ను సందర్శించిన విద్యార్థులు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ష్టేషన్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా పాఠశాల విద్యార్థులు గ్రామ సమీపంలో గల విద్యుత్ 33/11 కే వి సబ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ సిబ్బంది సబ్ స్టేషన్ లో గల ట్రాన్స్ఫార్మర్ ఫంక్షనింగ్ ఫీడర్ బ్రేకర్స్ పనిచేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు ఎస్సే రైటింగ్, ప్రసంగాలు వివిధ రకాల పోటీలను నిర్వహించి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఒకేషనల్ ట్రైనర్ శ్రీనివాసులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణకు ఘన సన్మానం

శింగనమల,మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన యం. ఆదినారాయణ ను శింగనమల యాదవ సోదరులు మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా శింగనమల తెలుగు యువత నాయకులు కాయల సురేష్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమాలలో ఆదినారాయణ చురుకుగా పాల్గొనడంతో పాటు బాదుడే బాదుడు, ఇదేమి కర్మ మన రాష్ట్రానికి వంటి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళారని అన్నారు.సభ్యత్వ నమోదు, యువగళంపాదయాత్ర, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీకి చేసిన పనికి గుర్తించి డైరెక్టర్ గా మంచి స్థానం కల్పించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్,మిట్టాపవన్, డీలర్లు సత్యనారాయణ, మసూద్ వలి, నాయకులు పోతలయ్య,బాబావలి,షేక్షా వలి,బాషా, కాయల నారాయణ స్వామి,బోయ నరేష్, కాయల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేస్తున్నాం : ఎమ్మెల్యే

- 2వ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్ లలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం
- ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను చెప్పిన స్థానికులు
- గత ఐదేళ్లలో ఒక్క కాలువ తవ్వలేదు.. ఉన్న కాలువల్లో పూడిక తీయలేదు
- రేషన్ బియ్యం అక్రమ రవాణా కాకుండా అడ్డుకుంటాం : ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రెండవ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్ లలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సచివాల సిబ్బంది లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను డివిజన్ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా.. ఆరేళ్లుగా అతిగతి లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా లబ్ధిదారులకు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శలు చేశారు. ఐదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మాణాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పుడు కూడా అక్కడే ఉన్నాయని... కేవలం రంగులు మాత్రమే మార్చారన్నారు. త్వరలోనే పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. మరోవైపు రేషన్ బియ్యం సక్రమంగా అందించకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని.. ఈ అక్రమ రవాణాను కచ్చితంగా అడ్డుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణ కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు టైలర్ సీనా, సిరిశాల రాంబాబు, ఈడిగా నాగభూషణం, సుంకన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## స్టోర్ డీలర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో మంగళవారం స్టోర్ డీలర్ సుధీర్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ప్రక్రియ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆదేశాల మేరకు కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా అధికారి



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయాధికారిని రమా ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయం నందు భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన తో ఉండాలన్నారు. అనంతరం కార్యాలయం రికార్డులు పరిశీలించి గ్రంథాలయం కు విచ్చేసే వారితో వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాధికారి ప్రసాద్ నాయక్, విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను మంజూరు చేయాలని కోరారు. విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## కరిడికొండలో పర్యటించిన డిపిఓ

-స్వర్ణ పంచాయతీ పోర్టల్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజ నాయుడు ఆకస్మిక తనిఖీలలో భాగంగా గుత్తి మండల పరిధిలోని కరిడి కొండ గ్రామ పంచాయతీలో పర్యటించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఇంటి పన్ను వివరాల కంప్యూటరీకరణ చేయు విషయం లో చాలా నిర్ల్యక్షపు ధోరణి లో ఉన్నారని గుర్తించి వారికి 27 వా తేదీలోపు 50 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. త్వరలో ఈ కేంద్రాన్ని వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే సచివాలయం ఉద్యోగులంతా తప్పనిసరిగా నిర్ణీత కాలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని డిపిఓ నాగరాజ నాయుడు ఆదేశించారు.

# రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత మళ్లీ అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది

- భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది.. మన రాజ్యాంగమే
- రాజ్యాంగ దినోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- టీడీపీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఐదేళ్ల అరాచక వైసీపీ పాలన తర్వాత రాష్ట్రంలో ఇప్పుడే అంబేద్కర్ రాసిన రాజ్యంగా అమలవుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకి ఒక దిక్సూచి లాంటిదన్నారు. ఎన్నో దేశాల్లో స్వతంత్రం ఉన్నప్పటికీ... మన దేశంలో ఉన్నంత స్వాతంత్రం, స్వేచ్ఛ మరెక్కడా లేవన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది మన రాజ్యాంగమేనన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారాం,ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, నాని, వన్నూరప్ప, హరి, మణికంత బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, తాటి మధు, కృష్ణం రఘు, సిరిసాల రాంబాబు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోగల జిల్లేడుగుంట లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు విద్యార్థులు ఉపాధ్యాయులు రాజ్యాంగ దినోత్సవము సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు కె భూతన్న,ఉపాధ్యాయులు వి సుధారాణి,ఆర్ సునీత,జి కరియన్న,బి కే ఇందిరమ్మ,ఆర్ లలితమ్మ,జి రామాంజనేయులు,మరియు విద్యార్థిని విద్యార్థులు.



# 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు ఘన నివాళి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్దన్నా అంబేద్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్ యశోద రాయుడు ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యశోదరాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న నవంబర్ 26 రోజును గుర్తు చేసుకుంటూ 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బాలు, మండల కన్వీనర్ మల్లీ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలోగల రేకులకుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు అనంతరం ఉన్నత పాఠశాల హెచ్.ఎం,గిరిజ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మరియు రాజ్యాంగ పీటిక చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగం యొక్క విలువలను కాపాడుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ అనంతరం అంబేద్కర్ మరియు రాజ్యాంగ పీఠిక చిత్రపటాలను గ్రామంలో ఊరేగింపుగా వెళ్లడం జరిగినదిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఉద్యోగులు



అగళి మేజర్ న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన భారత రాజ్యాంగానికి నేటితో 74 సంవత్సరాలు పూర్తయ్యాయని అన్నారు. దేశంలో మతాలు కులాలు జాతులు మధ్య తేడా లేకుండా మనం ముందుకు సాగుతున్నామంటే దానికి కారణం మన భారత దేశ రాజ్యాంగమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బారావు, గుర్రన్న, సర్వేయర్ కార్తీక్, మారుతి, వీఆర్వోలు దొడ్డే గౌడ, నరసింహమూర్తి,ప్రకాష్ చంద్రమౌళి, అటెండర్ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు

## రీ సర్వేలో వచ్చిన ఫిర్యాదులను డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలి : ఏడి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మండల సర్వేయర్ స్టీఫెన్ వర కుమార్ తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏడి రూప్లా నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో వచ్చిన ఫిర్యాదులను డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని తెలిపారు. అత్యధికంగా ఫిర్యాదులు వచ్చిన ఆకులేడు, నిదనవాడ, సలకం చెరువు, రాచేపల్లి గ్రామాలలో డిప్యూటేషన్ వేసి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని గ్రామ సర్వేర్లకు వారు ఆదేశించారు.ఈకార్యక్రమంలో డిఐఓఎస్ అంజనప్ప, టీఎఫ్ డిఐఓ వేణుగోపాల్ గుప్తా,గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన వైస్సార్సీపీ నాయకులు..



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో మంగళవారం రాజ్యాంగం దినోత్సవ వేడుకలు వైస్సార్సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అంబేద్కర్ అడుగుజాడ ల్లో దేశ యువతః నడవాలని యువత కు అయన సూచించారు . ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను చైతన్య పరిచేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని మరికొమ్మదిన్నే, ఎన్. పి. కుంట గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు జె సనావుల్లా ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమి సంహారక మందులు, రసాయన ఎరువులు వాడకం తగ్గించి నాణ్యమైన తక్కువ పెట్టుబడి తో వ్యవసాయం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వరి, వేరుశనగ, కంది, టమోటా పంటలలో అనుసరించవలసిన మేలైన సాగు పద్ధతులు గురించి అవగాహన కల్పించడం జరిగింది.జిప్సం 200 కేజీల ఎకరాకు వెదజల్లే నాణ్యమైన అధిక దిగుబడిని సాధించాలని వివరించడం జరిగింది. సహజసిద్ధంగా లభిం చే పశువుల ఎరువు జనుము, జీలుగా వంటి సేంద్రియలను పాటించి నేల ఆరోగ్యం కాపాడు కోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత రైతుల కు ఉందని సూచించడం జరిగింది. నానో యూరియా నానో డీఏపీ ట్రైకోడెర్మవిరిడి వాడకం యొక్క లాభాలు ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా.రబి పంటలకు బీమా ప్రీమియం తప్పని సరిగా ప్రతి రైతు చేయించుకోవాలని ఒక్కనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, లక్ష్మీనారాయణ విహెచ్ఎలు ప్రత్యూష, యుగంధర్, ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## బుక్కపట్నం చెరువులో లక్ష్మీనారాయణ స్వామి తెప్పోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

బుక్క పట్నం మేజర్ న్యూస్ : కార్తిక మాసం చివరి మాసం సందర్భంగా మంగళవారం బుక్కపట్నం చెరువులో లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చెరువులో ఏర్పాటుచేసిన తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొని గంగకు పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల పైన ఈ కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధినీ రెండు కళ్ళు లా కొనసాగిస్తోందన్నారు. ఈ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోయి సస్యశ్యామలంగా మారుతుం దన్నారు. 2047 కల్లా పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ అని పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామన్నారు బుక్కపట్నం చెరువులో ఎల్లప్పుడూ నీరు నిండుకుండలా ఉండేలా కృష్ణా జలాలతో నింపుతామని తెలిపారు ఈ చెరువు మధ్యలో సత్య సాయి బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరో హుస్సేన్ సాగర్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ మేరకు పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు మూడు మండలాలను కలిపి రింగురోడ్డు ఏర్పాటు చేసి పుట్టపర్తిని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి మంచి టూరిజం హబ్ గా మార్చేందుకు అత్యంత కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ట్రస్ట్ సహకారంతోపాటు బాబా భక్తుల సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని మాజీ మంత్రి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం కొత్తచెరువు పుట్టపర్తి మండలాల రైతులు స్థానిక కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో మడకశిరను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

- ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల
- రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ళు మంజూరుకు కృషి చేస్తాం

మడకశిర, మేజర్ న్యూస్: అభివృద్ధిలో వెనుక బడిన నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, నియోజక వర్గ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటా మని ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణం లోని మంగళవారం యాదవ కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన నియోజక వర్గ నాయకుల సమావేశం లో వారు మాట్లాడుతూ,నియోజక వర్గ వ్యాప్తంగా ఇళ్ళు లేని పేదలకు పక్కా ఇళ్లను మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రథమ లక్ష్యమన్నారు . రాజకీయాలకు అంతీతంగా అర్హులైన పేదలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, లబ్దిదారులకు ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను వారు అదేశించారు. గుండుమల పర్యటనలో భాగంగా గతంలో సీఎం చంద్రబాబు నాయుడికి ఎమ్మెల్యే రాజు నియోజక వర్గానికి 10 వేల ఇళ్లను మంజూరు చేయాలని కోరగా అయన సా నుకూలంగా స్పందించి, ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు అదేశించారాని వారు గుర్తుచేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లిన ప్రజలకు స్థానికంగా ఉపాధి కల్పించి, వారి జీవితాలలో వెలుగులు నింపడమే ప్రతమ ధ్యేయమని ఎమ్ ఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, ప్రభుత్వ అధికారులు, ,జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనప్ప, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు, రైతులకు ద్రోహం చేస్తున్న

# కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..

**– జిల్లా కలెక్టరేట్ మహా ధర్నాలో కార్మిక,రైతు నేతలు.**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక,రైతు సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం నగరంలో స్థానిక లలిత కళా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు జి.ఓబులు,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడి, సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలోతొక్కి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు,కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను కొనసాగించాలన్నారు.కనీస వేతనాలు 26 వేలుకు పెంచుతున్నామని కేంద్రం ప్రకటించినా అమలుకుమాత్రం నోచుకోలేదని విమర్శించారు. రైతుల నల్ల చట్టాలను రద్దు చేయాలని 13 నెలలు పాటు దేశ రాజధాని డిల్లీలో ఉద్యమం నిర్వహించి 750 మంది రైతులు ప్రాణత్యాగం చేసిన ఒక్క రైతుకు కూడా పారితోషికంగా ఒక్క రుపాయ కూడా ఇవ్వలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించక పోవడం వలన ప్రతి ఏడాది రైతులు 3 లక్షల కోట్లు నష్టపోతున్నారన్నారు. రైతులకు పంట రుణాలు రద్దు చేయని కేంద్ర ప్రభుత్వం గడిచిన 10 సం,,ల్లో కార్పొరేట్ కంపెనీలకు 19 లక్షల కోట్లు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. అసంఘటిత రంగ కార్మికులు అయిన ఆటో,హమాలీ,వీధి వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు




చేయాలన్నారు, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. నిత్యవసర ధరలు మాత్రం ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నా, నియంత్రణలో ప్రభుత్వాలు చర్యలు సూన్యమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఏఐటీయూసీజిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం,చేతివృత్తుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య, వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, మహిళా సమాఖ్యజిల్లా కార్యదర్శి పద్మావతి,గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు ఏఐవైఎఫ్ రామాంజినేయులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,జిల్లా కార్యదర్శులు చిరంజీవి,రాజు,ఉపాధ్యక్షులు నాగవేణి,శ్రీనివాసులు,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునతో పాటు పెద్ద ఎత్తున కార్మిక, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కులు సాధించుకుందాం

**– వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పోరాటాల ద్వారానే వికలాంగుల హక్కులను సాధించుకుందామని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు విహెచ్పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షులు జానకి రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నవంబర్ 26 2007లో కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగ ఆరు నెలల పాటు వికలాంగుల కోసం ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి వికలాంగులలో ఆత్మస్థైర్యం చైతన్యం నింపుతూ పోరాడుతున్నారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలతో ఎన్నో పోరాటాలు చేయడం వలనే ఫించన్ రూ.75 నుండి ప్రస్తుతం రూ. 6వేలు నుండి రూ. 15,000 వేలుకు ప్రభుత్వాలు పెంచామయని గుర్తు చేశారు. ఈఘనత కృష్ణమాదిగ పోరాట ఫలితమేనన్నారు.వికలాంగులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు ,మోటార్స్ వెహికల్స్, 2016 వికలాంగుల చట్టం పునర్నిర్మాణం, మ్యారేజ్ ఇన్సెంటివ్ ,ఆంథోదయ కార్డులు, ఇళ్ల స్థలాలు ,సబ్సిడీ లోన్లు ,పండ్స్ చదువుకుంటున్న వికలాంగులు కొరకు ప్రత్యేక వసతి ఇలాంటివి ఎన్నో తదితర వాటిని ఉద్యమాల ద్వారానే సాధించుకున్నామ తెలిపారు. భవిష్యత్తులో కూడ



వికలాంగుల సమస్యలపై పోరాటం చేయుటకు వికలాంగులు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ సామ్రాట్ కేబీ డాక్టర్ మధు ,ఎంఎస్పి జిల్లా కన్వీనర్ బండారు కదిరప్ప ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు ,కళమండలి అధ్యక్షులు పుల్లన్న , విద్యార్థి నాయకుడు విజయభాస్కర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి రంగనాథ్ ,జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ ,ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి మహిళలు పద్మ ,హుస్సేన్, బి వీహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షాన నిలబడే ఏకైక వ్యక్తి సీఎం చంద్రబాబు

**– సబ్సిడీ రైతులకు డ్రిప్పు పరికరాలను అందచేసిన ఎమ్మెల్యే ఎమ్ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల**

మడకశిర, మేజర్ న్యూస్ :రైతుల పక్షాన నిలబడి రైతులను అన్నివిధాలుగా ఆదుకున్నది సీఎం చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణం లోని మంగళవారం యాదవ కళ్యాణమండపంలో 90శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్పు పరికరాలు వారు పంపిణీ చేశారు.అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతు, గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులకు సబ్సిడీ కింద ఒక్క మీటర్ డ్రిప్పు పరికరాలు కూడా రైతులకు ఇవ్వకుండా గత వైసీపి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎమ్మెల్యే రాజు గత వైసీపీ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.కానీ ప్రస్తుత సీఎం గా ఉన్న చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలను, ఇబ్బందులను గుర్తించి అర్హత ఉన్న ప్రతి రైతుకు సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి ఎకరాకు డ్రిప్పు పరికరాలు ఇవ్వడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,మండల కన్వీనర్లు, తెదేపా నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం, భారత రాజ్యాంగ కరదిపిక పత్రాలకు కార్యాలయ సూపరిటిండెంట్‌లు, ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, సూపరిటిండెంట్‌లు వెంకటలక్ష్మి, రవికాంత్, రాజేష్, అన్వర్‌బాషా, జూనియర్ అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపపటం, రాజ్యాంగ కరదీపిక పత్రానికి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులతో జిల్లా అధికారి రామాంజినేయులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఉద్యోగి రాజ్యాంగం రూపొందించిన విలువలు, సూత్రాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిటిండెంట్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాణంలో

# అంబేద్కర్ కృషి ఎనలేనిది

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ దినోత్సవంను రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం మరియు మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ దినోత్సవ ఆవశ్యకతను గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ వై పద్మనాభ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వినోద్ కుమార్ వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల తత్వశాస్త్ర అధ్యాపకులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గ్రామీణ ఖండ కార్యవాహ జూటూరు రమేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్య అనంతరం అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి సమున్నత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు ద్వారా రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని తద్వారా భారత రాజ్యాంగ నిర్మాతగా కీర్తించబడ్డారు, జాతీయస్ఫూర్తిని, జాతీయ సమైక్యతను మరియు దేశభక్తిని పాటించడంలో అంబేద్కర్ అగ్రగన్యుడని, భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందాలంటే దేశంలోని యువత తమ ఓటు హక్కు ద్వారా సమర్థవంతమైన నాయకులను ఎన్నుకొని తద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో సమున్నత స్థానంలో నిలిపేందుకు నిజాయితీ నిబద్ధతలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగ సుభ , మహిళా సాధికారత విభాగాధిపతి డాక్టర్ ఎస్ త్రివేణి , అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు రాణి ప్రమీల, మల్లికార్జునల పెళ్లిరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, తమ్ముడు శ్రీ శారద బుక్‌స్టాల్ యజమాని కళ్యాణదుర్గం రోడ్డు అనంతపురం శివరాజ ప్రసాద్, కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ



కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శశికళ, గంగోత్రి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, దేవ ప్రసాద్, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లోడుగు సుధీర్, బుడిగి శివశంకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆర్డీటి పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సంబంధించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో ఆమోదించిన పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించిన ఎమ్మెల్యే

తాడిపత్రిమేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారంపర్యటించారు. పర్యటనలో భాగంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి త్వరితిగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని కోరారు..ఆసుపత్రి నందు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది మాట్లాడుతూ ముఖ్యంగా ల్యాబ్, నీరు, విద్యుత్ మరియు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రి నందు అన్నీ రకాల సదుపాయలను కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అన్ని రకాల సహాయసకరాలు అందిస్తామని అవసరమైతే వైద్య శాఖ మంత్రి తో మాట్లాడి పై అధికారులతో దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కి కృషి చేస్తానన్నారు.





## ఎస్ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో అన్నదానం..

### అనాథలకు దుప్పట్లు పంపిణీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్ ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ అండ్ మ్యాన్ పవర్ సర్వీసెస్ 8వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి అన్నదానం చేశారు. అదేవిధంగా చలి తీవ్రత అధికంగా ఉండడంతో ఆరు బయట నిద్రించే అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఎండి సురేంద్ర కుమార్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో రాంభూపాల్ గౌడ్, హరికృష్ణ, గోపాల్ స్వామి, జహంగీర్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాడికి మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని యాడికి మండలంలో నేడు బుధవారం పర్యటించినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. మండలంలోని మార్కెట్ యార్డ్ వద్ద నున్న పంప్ హౌస్ వద్దకు విచ్చేయుచున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, జేసీ అనుచరులు,అభిమానులు హాజరుకావాలని కోరారు.